

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల
మంగళవారం 4 జూన్ 2024 10పేజీలు

# నేడే ఎన్నికల ఫలితాలు





- ఉత్కంఠను రేపుతున్న ఫలితాలు
- అభ్యర్థుల మధ్య తీవ్ర పోటీ
- గెలుపుపై ఎవరి ధీమా వారిదే
- కౌంటింగ్ కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు
- గట్టి పోలీస్ బందోబస్తు నడుమ కౌంటింగ్
- ఎలాంటి అవంతరాలు జరగకుండా చర్యలు








సూర్య కరీంనగర్ ప్రతినిధి
బోనాల వెంకటేశ్

పార్లమెంట్ ఎన్నికల ఫలితాలు వెలువడే రోజు వచ్చేసింది. ఐదవ విడుతలో జరిగిన తెలంగాణ పార్లమెంటు ఎన్నికలలో ఫలితాలు ఈరోజు వెలుబడనున్నాయి. ఉదయం ఎనిమిది గంటల నుండి ఫలితాలు లెక్కింపు మొదలవుతుంది. వీటి కోసం అధికారులు పూర్తి ఏర్పాట్లు చేశారు. తెలంగాణలో నూతన ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత జరిగిన ఈ ఎన్నికల్లో గెలుపు కోసం మూడు ప్రధాన పార్టీలు తీవ్ర ప్రయత్నం చేశాయి. దీనితో నేడు వెలువడే ఫలితాలు తీవ్ర ఉత్కంఠను రేపుతున్నాయి. ప్రధాన పార్టీ అభ్యర్థులు  గెలుపు పై ఎవరి ధీమాను వారు వ్యక్తపరుస్తున్నారు. కరీంనగర్ పార్లమెంటు నుండి సిట్టింగ్ ఎంపీ బీజేపీ అభ్యర్థి బండి సంజయ్ కుమార్,అధికార కాంగ్రెస్ పార్టీ నుంచి వెలిచాల రాజేందర్ రావు, ప్రతిపక్ష పార్టీ అయిన బిఆర్ఎస్ నుంచి మాజీ ఎంపీ వినోద్ కుమార్ పోటీలో ఉన్నారు. వీరు తమ అదృష్టాన్ని నేడు పరీక్షించుకొనున్నారు. అదే విధంగా పెద్దపల్లి పార్లమెంటు నుండి బిఆర్ఎస్ పార్టీ తరపున మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ,కాంగ్రెస్ పార్టీ నుండి గడ్డం వంశీ, బిజెపి పార్టీ నుండి గోమాసే శ్రీనివాస్ పోటీలో ఉన్నారు. వీరు కూడా ఈ ఎన్నికల్లో తమదే విజయమన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తు న్నారు. ఏది ఏమైనా నేటి కౌంటింగ్ తో విజయం ఎవరిదో తెలుస్తుంది.  కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేసేది ఎవరనేది  తెలిసిపోతుంది. ఓట్ల లెక్కింపు కోసం అధికార యంత్రాంగం పూర్తి ఏర్పాట్లను చేసింది. పోలీస్ బందోబస్తు నడుమ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. ఎన్నికల కౌంటింగ్ వద్ద 144 సెక్షన్ అమలు చేసి ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకున్నారు. సర్వత్ర ఉత్కంఠతను రేపుతున్న ఈ ఎన్నికల ఫలితాలతో తెరపడనున్నాయి.


కౌంటింగ్ ఏర్పాట్లను పరిశీలిస్తున్న కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి


కౌంటింగ్ ఏర్పాట్లను పరిశీలిస్తున్న పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్


కౌంటింగ్ సిబ్బందితో మాట్లాడుతున్న కలెక్టర్ ముజామిల్ ఖాన్


కౌంటింగ్ సిబ్బందికి సూచనలిస్తున్న కలెక్టర్ ముజామిల్ ఖాన్


కౌంటింగ్‌కు ఏర్పాట్లు పూర్తి.....



కరీంనగర్ ఎస్సారార్ కళాశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ హాల్


కరీంనగర్ ఎస్సారార్ కళాశాలలో కౌంటింగ్ ఏర్పాట్లు......



స్ట్రాంగ్ రూం వద్ద భద్రతా సిబ్బంది.......

# బీఆర్ఎస్ వైపే మళ్ళీ జనం చూపు

## - మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

**సూర్య-పెద్దపల్లి రూరల్**

రాష్ట్రంలో ప్రజా పాలన అందించడంలో అధికార కాంగ్రెస్ పూర్తి విఫలమయిందని బీఆర్ఎస్ వైపే మళ్ళీ జనం చూస్తున్నారని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆరోపించారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్ అధ్యక్షతన పెద్దపల్లి జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సోమవారం తెలంగాణ దశాబ్ది ఉత్సవాల ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి ప్రారంభించారు. జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్ పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఈశ్వర్ మాట్లాడుతూ 10 ఏళ్ల కేసీఆర్ పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో పురోగతి సాధించిందని అన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ అమలు కాని హామీలను ఇచ్చి ఓట్లు దండుకున్నారని విమర్శించారు. అధికారంలోకి రాగానే ప్రజా సంక్షేమాన్ని మరచి సీఎం రేవంత్ రెడ్డి కక్ష్య సాధింపు చర్యలకు పాల్పడుతున్నాయని దుయ్యబట్టారు. 6 నెలల్లోనే కాంగ్రెస్ పై ప్రజలు విసుగు చెందారని, మళ్ళీ కేసీఆర్ వైపే జనం మొగ్గు చూపుతున్నారని అన్నారు. జడ్పీ చైర్మన్ పుట్ట మధు మాట్లాడుతూ అబద్దాల పునాదులపై అధికారం చేపట్టిన కాంగ్రెస్ అక్రమ సంపాదన ధ్యేయంగా పని చేస్తోందని మండిపడ్డారు. నీచ రాజకీయాలకు కాంగ్రెస్ తెర లేపిందని ఆరోపించారు. మంథనిలో మంత్రి శ్రీధర్ బాబు సోదరుడు అక్రమ సంపాదనకు పాల్పడుతున్నాడని ఆరోపించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ కు పూర్వ వైభవం రావడం ఖాయమని జోస్యం చెప్పారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు చందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను ఒక్కటి కూడా పూర్తిగా అమలు చేయలేదని విమర్శించారు. పార్టీ కోసం పనిచేసేవారికి తగిన గుర్తింపు దక్కుతుందని, పార్టీ శ్రేణులు నిరుత్సాహ పడకుండా పనిచేయాలని పిలుపునిచ్చారు. పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలను మోసం



చేసిన కాంగ్రెస్ కు తగిన బుద్ధి చెప్పాలన్నారు. రానున్న ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతీ ఒక్కరూ పార్టీ కోసం కష్టపడాలని తెలిపారు. అనంతరం బీఆర్ఎస్ పాలన, విజయాలపైన డాక్యుమెంటరీ ప్రదర్శించారు. కార్యక్రమంలో జడ్పీటీసీలు. ఆముల నారాయణ, గంట రాములు, ఎంపీపీ బాలాజీ రావు, నాయకులు రఘువీర్ సింగ్, గోపు ఐలయ్య యాదవ్, పిటి స్వామి, మురళీధర్ రావు, ఉప్పు రాజ్ కుమార్, బండారి శ్రీనివాస్ గౌడ్, దాసరి ఉష, నారాయణదాస్ మారుతి, మార్కు లక్ష్మన్, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంట్రాక్టర్, సూపర్వైజర్ లపై చర్యలు తీసుకోండి

**సూర్య-గోదావరిఖని:**

ఇక్కడి ఆర్టీసీ బస్ డిపో లో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను వేధిస్తున్న కాంట్రాక్టర్ ఎం.ఎస్.రెడ్డి, సూపర్వైజర్ రమేష్ లపై చర్యలు తీసుకోవాలని, కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ డిపో అధికారుల కు సోమవారం ఏఐటియుసి నగర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.ఎ.గౌస్, దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మద్దెల దినేష్ వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ గోదావరిఖని ఆర్టీసీ డిపో లో గత కొన్ని సంవత్సరాలుగా పని



చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను సూపర్వైజర్ రమేష్ వేధింపులకు గురి చేస్తున్నాడని, అతన్ని విధుల నుండి తప్పించాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా వారికి చట్ట ప్రకారం రావాల్సిన జీతాలు చెల్లించడం లేదని, వారికి ఇచ్చే వేతనం నుండి కాంట్రాక్టర్ ఎం.ఎస్ రెడ్డి అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్నారని ఇది గత నాలుగు సంవత్సరాలుగా జరుగుతున్నా అధికారులు పట్టించుకోకపోవడం బాధాకరమని అన్నారు. గతంలో సైతం ఆర్టీసీ డిపోలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరినప్పటికీ, అధికారుల నుండి స్పందన లేదని, ఇప్పటికైనా అధికారులు స్పందించి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. లేనియెడల ఏఐటియుసి ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

# ఇండియా కూటమికే మంచి ఫలితాలు

**సూర్య సిరిసిల్ల టౌన్**

పార్లమెంటు ఎన్నికల్లో ఇండియా కూటమికి మెరుగైన ఫలితాలు రావాలని ఆ కొండగట్టు ఆంజనేయస్వామిని కోరుకుంటున్నట్లు మాజీ రాజ్యసభ సభ్యుడు వి.హనుమంతరావు ఉన్నారు.హైదరాబాదు నుండి కొండగట్టుకు బయలుదేరిన వి.హనుమంతరావు సిరిసిల్లలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు సంగీతం శ్రీనివాస్ నివాసంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా విహెచ్ మాట్లాడుతూ ఇటీవలే వెలువడిన పార్లమెంట్ ఎగ్జిట్ పోల్స్ ఇండియా కూటమికి అనుకూలంగా మోడీ చెప్పించుకున్నాడని అన్నారు.కొన్ని మీడియా సంస్థలు బిజెపికి కొమ్ముకాస్తున్నాయని వారికి అనుకూలంగా ఫలితాల్ని వెల్లడిస్తున్నారని అన్నారు. రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని అధికారంలోకి వచ్చిన మోడీ ఏ ఒక్క హామీ కూడా అమలు చేయలేదని అలాంటి మోడీకి ఇన్ని సీట్లు ఎలా వస్తాయని ప్రశ్నించారు.నేడు వెలుపడే ఫలితాలు ఇండియా కూటమికి అనుకూలంగా ఉండాలని ఎందుకంటే రాహుల్ గాంధీ కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు పాదయాత్ర చేస్తూ అన్ని వర్గాల ప్రజల సమస్యల్ని అడిగి తెలుసుకున్నారు కాబట్టి ప్రజలంతా కాంగ్రెస్ వైపే ఉన్నారని తెలిపారు. ఫలితాలు సానుకూలంగా ఉండాలని ఆ కొండగట్టు అంజన్నను కోరుకుంటున్నట్లు హనుమంతరావు అన్నారు.ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సంగీతం శ్రీనివాస్,నాగుల సత్యనారాయణ గౌడ్,ఆకునూరి బాలరాజు,ఎండి గౌస్,సూర దేవరాజు,కాముని వనిత,ఆడెపు చంద్రకళ,దొమ్మాటి నరసయ్య తదితరులు పాల్గొన్నారు.





# ప్రతిభ కనబరిచిన సీఐ, ఎస్సై లకు ప్రశంస పత్రం...

**సూర్య మెట్పల్లి:-**

పార్లమెంట్ ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించుకునేలా విధులు నిర్వర్తించిన మెట్పల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ నవీన్, సబ్ ఇన్స్పెక్టర్ చిరంజీవి లను జగిత్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించిన పోలీసుల ఆత్మీయ సమ్మేళనం లో జగిత్యాల జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ అభినందిస్తూ ప్రశంస పత్రలు అందజేశారు.

# కత్తిపోట్ల కలకలం

**సూర్య -కోరుట్ల**



కోరుట్ల పట్టణంలోని హాజీ పురాలో ఇరు కుటుంబాల మధ్య కత్తిపోటులో కలకలం రేపాయి. హాజీ పుర కు చెందిన పాషా, సయ్యద్ ,మోహినుద్దీన్ లు ఒకే ఇంటిలో వేరువేరు పోర్షన్లలో అద్దెకు ఉంటున్నారు. ఇద్దరి మధ్య బాత్రూం విషయంలో జరిగిన చిన్నపాటి వివాదంతో పాషా ముయినుద్దీన్ పై కత్తితో దాడి చేయడంతో మొహీనుద్దీన్ కు తీవ్ర గాయమై రక్తస్రావం జరగడంతో స్థానికులు ఆయనను వెంటనే చికిత్స నిమిత్తం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స చేసిన తర్వాత మెరుగైన చికిత్స అందించేందుకు ఆయనను జగిత్యాల ఏరియా ఆసుపత్రికి తీసుకువెళ్లారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# పెద్దపల్లి ఎంపీ గెలుపులెవరిది?

**సూర్య, సెంటినరీ కాలనీ**

పెద్దపల్లి (ఎస్ సి) ఎంపీ అభ్యర్థిగా ఎవరు గెలుపొందుతారని తీవ్ర చర్చ జరుగుతుంది. పెద్దపల్లి ఎంపీ పరిధిలోని 7 నియోజకవర్గాలు ఉన్నాయి. చెన్నూర్ నియోజకవర్గంలో 193778 ఓట్లు ఉండగా 132787 ఓట్లు పోలు కాగా 68.53 శాతం, బెల్లంపల్లి నియోజకవర్గంలో 176514 ఓట్లు ఉండగా 125255 ఓట్లు పోలు కాగా 70.96 శాతం, మంచిర్యాల నియోజక వర్గంలో 278738 ఓట్లు ఉండగా 169591 ఓట్లు పోలు కాగా 60.84 శాతం, ధర్మపురి నియోజకవర్గంలో 230786 ఓట్లు ఉండగా 169258 ఓట్లు పోలు కాగా 73.34 శాతం, రామగుండం నియోజక వర్గంలో 219723 ఓట్లు ఉండగా 135330 ఓట్లు పోలు కాగా 61.59 శాతం, మంథని నియోజకవర్గంలో 239699 ఓట్లు ఉండగా 167750 ఓట్లు పోలు కాగా 69.98 శాతం, పెద్దపల్లి నియోజకవర్గంలో 257192 ఓట్లు ఉండగా 183482 ఓట్లు పోలు కాగా 71.34 శాతం తో మొత్తం 1596430 ఓట్లు ఉండగా 1083453 ఓట్లు పోలు కాగా 67.87 శాతం నమోదు అయింది. మంగళవారం విడుదల అయ్యే ఫలితాలలో ఎవరు ఎంపీగా గెలుపొందుతారో వేచి చూడాలి

# విద్యుత్ అధికారుల నిర్లక్ష్యానికి గేదె మృతి

**సూర్య మేడిపల్లి/భీమారం**



మండలంలోని గోవిందారం గ్రామానికి చెందిన గొంటి నల్లగొండయ్య గేదె మందలో ప్రమాదవశాత్తు విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ వైర్ లకు అతుక్కొని విద్యుత్ ఘాతంతో గేదె మృతిచెందింది.విద్యుత్ అధికారులు నిర్లక్ష్యంతో చూసి చూడకుండా వదిలేసిన వైర్ లకు విద్యుత్ సరఫరా ఉండటంతో గేదె చనిపోగా జీర్ణించుకోనీ రైతు తీవ్ర దుఃఖానికి లోను కాగా జీవనాధారమైన గేదె మరణించడంతో రైతును ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం చెల్లించాలని,సంభందిత విద్యుత్ అధికారులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.సంఘటన స్థలాన్ని గ్రామ తాజా మాజీ సర్పంచ్ కరండ్ల మధుకర్,ఎంపీటీసీ నెల్లుట్ల పూర్ణిమ ప్రభాకర్,గ్రామ పెద్దలు చేరుకొని రైతుకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

**సూర్య ఎండపల్లి**

మండలంలో నీ పడకల్ గ్రామంలో వ్యక్తి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటుచేసుకుంది,వెల్గటూర్ ఎస్సై ఉమా సాగర్ తెలిపిన సమాచారం ప్రకారం మృతుడు ఎండపల్లి మండలం పడకల్ గ్రామానికి చెందిన వడుకపురం శ్రీనివాస్ కు(44) , తండ్రి లింగయ్య సంవత్సరాలు, శ్రీనివాస్ గతంలో ఫైనాన్స్ ద్వారా ట్రాక్టర్ కొని అప్పులు చేసినారని ,అప్పులు తీర్చలేక శనివారం రోజున ఉదయం ఇంట్లో నుండి వెళ్లి పడకల్ గ్రామ శివారులోని ఒర్రె గడ్డ పైన చెట్టుకు, విద్యుత్ వైరుతో ఉరివేసుకొని చనిపోయినాడనీ మృతుని భార్య వడుకపురం శ్యామల, దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు

# 60 ఏళ్ల గోస ఫలితమే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు

## - ఎంపీపీ తోట నారాయణ

**సూర్య- కోరుట్ల**

60 ఏళ్ల గోస, అమరుల త్యాగాల ఫలితం, సబ్బండ వర్గాలు కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రమని కోరుట్ల ఎంపీపీ తోట నారాయణ అన్నారు.తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని కోరుట్ల మండలప్రజా పరిషత్ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూఅరవై ఏళ్ల గోసకు,సబ్బండ వర్గాలు కొట్లాడి,పోట్లాడి మా రాష్ట్రం మాకంటూఅమరుల త్యాగాలకు ఫలితం రోజు నేడు అన్నారు.ఉక్కు సంకల్పం,బక్కపలచని కెసిఆర్ పోరాట ఫలితం నేటి తెలంగాణ రాష్ట్రం అన్నారు.తెలంగాణ ఆచరిస్తుందిదేశం అనుసరిస్తుంధనేలాతెచ్చుకున్న తెలంగాణను అభివృద్ధి,సంక్షేమంలో అనతి కాలంలోనే అగ్రస్థానానికి చేర్చిన ఘనత బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్కే దక్కుతుందని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి ,స్ఫూర్తి అదే సంకల్పం ఇకముందు ఉండాలని తెలంగాణ దేశానికి రోల్ మోడల్ గా కొనసాగాలని ఆకాంక్షిస్తూ ప్రతి ఒక్కరికీ తెలంగాణ దశాబ్ది ఉత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ చీటీ స్వరూప వెంకట్రావు, ఎంపీడీవో రామకృష్ణ ,కో ఆప్షన్ సభ్యులు ఖయ్యూం, ఎంపీటీసీ సభ్యులు బోడ గంగాధర్ , మండల పరిషత్ , ఐకెపి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# డీడీలు తీసిన గొల్ల కురుమలకు వడ్డీల భారం తప్ప ఏమి మిగలలేదు

– జి ఎం పి ఎస్ జిల్లా కార్యదర్శి కాల్వ సురేష్ యాదవ్

సూర్య కరీంనగర్ టౌన్



గొల్ల కురుమలకు వడ్డీ ల భారం తప్ప ఏమి న్యాయం జరగలేదని గొర్రెలు మేకల పెంపకదార్ల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కాల్వ సురేష్ యాదవ్ అన్నారు.సోమవారం కరీంనగర్ జిల్లా పశువైద్య అధికారి బి నరెందర్ ని జిల్లా పశు సంవర్ధక శాఖ కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా కాల్వ సురేష్ మాట్లాడుతూ కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా రెండో విడత గొర్రెల పంపిణీకి డీడీ లు తీసిన గొల్ల కురుమలకు ప్రభుత్వం నుండి గొర్రెల పంపిణీ పై ఖచ్చితమైన హామీ ఇవ్వాలని గొర్రెలు మేకల పెంపకం దార్ల సంఘం (జిఎంపిఎస్) ఆద్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగిందని. జిల్లా వ్యాప్తంగా ప్రాథమిక గొర్రెల పెంపకదారుల సహకార సంఘాల సభ్యులు రెండో విడత గొర్రెల పంపిణీ కోసం జిల్లా లో 8753 మంది ఎదురు చూస్తున్నారు అని వారి లో 3414 మంది డీడీ ల రూపంలో ఒక్కో లబ్ధిదారుడు 43750/- రూపాయలు జిల్లా కలెక్టర్ అకౌంట్ కు డీడీ ల రూపంలో చెల్లించి నెలలు గడుస్తుందని వారందరినీ డబ్బులు వాపస్ తీసుకోవాలని అధికారులు అంటున్నారు. కానీ లబ్ధిదారులు ఎంతో శ్రమించి అప్పుల పాలై ప్రభుత్వం గొర్రెల పంపిణి చేబడితే ఆర్థికంగా అభివృద్ధి సాధించవచ్చుని 25 శాతం వాటా దనం చెల్లించారని వారికి నిరాశే ఎదురైందని డీడీ లు రూపంలో వెనక్కి వచ్చిన నగదు బ్యాంక్ లో ఉన్న అప్పులకే పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. డీడీ లు వాపస్ తో వడ్డీ ల భారం మిగిలిందని గొల్ల కురుమలు ఆందోళనలో ఉన్నారు అని అన్నారు. ప్రభుత్వం నుండి వారికి ఖచ్చితమైన నిర్ణయం కానీ హామీ కానీ గొల్ల కురుమలకు ఇవ్వాలని అన్నారు. గత ప్రభుత్వం హయాంలో గొర్రెల పంపిణీ లో అవకతవకలు జరిగాయని సాకు తో మొత్తం స్కీం ను పక్కదారి పట్టిస్తున్నారని అలా కాకుండా శాసన సభ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు రెండో విడత గొర్రెల పంపిణీకి ఎదురు చూస్తున్న గొల్ల కురుమల అందరికీ నగదు బదిలీ ద్వారా పథకాన్ని అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గొర్రెల పంపిణీ లో అవినీతి అధికారుల ను అరెస్టు చేయడం శుభ పరిణామం అని మా సంఘం నుండి స్వాగతిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పొనగాని మహేష్, భూస అయిలయ్య,సమ్మ్య రాజయ్య, కొమ్మ శ్రీకాంత్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## కౌంటింగ్ సిబ్బంది కేటాయింపు

– జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆధ్వర్యంలో ప్రక్రియ

సూర్య కరీంనగర్ ప్రతినిధి



ఓట్ల లెక్కింపు కోసం పార్లమెంట్ పరిధిలోని నియోజకవర్గాల వారీగా కౌంటింగ్ సిబ్బందిని కేటాయించారు. సెకండ్ రాండమైజేషన్ ప్రక్రియ కరీంనగర్ కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో సోమవారం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఎన్నికల సాధారణ పరిశీలకులు ఐఏఎస్ అధికారి అమిత్ కటారియా, కౌంటింగ్ పరిశీలకురాలు జీ నజ్మా పర్యవేక్షించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటికే కౌంటింగ్ సూపర్వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్లు, మైక్రో అబ్జర్వర్లకు ఓట్ల లెక్కింపుపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించామని పేర్కొన్నారు. కౌంటింగ్ కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా సాగేలా ప్రత్యేక దృష్టి సారించామని వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మి కిరణ్, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, ఆర్డిఓ కే మహేశ్వర్, మున్సిపల్ కమిషనర్ బి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## పుట్టినరోజు సందర్భంగా వస్తువుల వితరణ

సూర్య కరీంనగర్ టౌన్



మేము సైతం యువసేన ఫౌండేషన్ ఆధ్వర్యంలో కాచం దీప్తి పుట్టిన రోజు సందర్భంగా వీరబ్రహ్మేంద్ర ఆశ్రమంలో వారి యొక్క నిత్య అవసరాల నిమిత్తం కిరణం సామాను ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షురాలు చకిలం స్వప్న శ్రీనివాస్ పాల్గొనడం జరిగింది. మేము సైతం యువసేన ఫౌండేషన్ తరపున దాతలకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## ఎంపీ బండి సంజయ్ కి ముందస్తు శుభాకాంక్షలు తెలిపిన బీజేపి నాయకులు

సూర్య గన్నేరువరం



కరీంనగర్ ఎంపీ బండి సంజయ్‌ని బిజెపి రాష్ట్ర నాయకులు సొల్లు అజయ్ వర్మ కిసాన్ మోర్చా కార్యదర్శి కరివేద మైపాల్ రెడ్డి కలిసి శుభాకాంక్షలు తెలియజేసినా రు.లక్ష నుండి రెండు లక్షల వరకు మెజార్టీతో బండి సంజయ్ కరీంనగర్ ఎంపీ గెలుపు ఖాయం అని రెండవసారి ఎంపీగా కరీంనగర్‌కు మూడోసారి కేంద్రం లో బిజెపి ప్రభుత్వం నరేంద్ర మోడీ చేపట్టడం ఖాయమని తెలియజేశారు. బిజెపి చేస్తున్నటువంటి సంక్షేమ పథకాలు బిజెపిని గెలిపిస్తుందని ఆశాభావం వ్యక్తం చేయడం జరిగింది. 350 నుండి 400 వరకు మెజార్టీ చూస్తాను గెలుపు ఖాయం కేంద్రంలో బిజెపి ప్రభుత్వం, కరీంనగర్ బండి సంజయ్ ఎంపీగా గెలిచి కేంద్ర మంత్రిగా అవడం ఖాయమని తెలిపారు.

## హుజురాబాద్ విండో నివేదికలు ఇవ్వాలని వినతి

సూర్య, హుజురాబాద్



హుజురాబాద్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం యొక్క లావాదేవీలను ఇవ్వాలని కోరుతూ సోమవారం ఇప్పల నర్సింగాపూర్ గ్రామానికి చెందిన గూడూరు స్వామి రెడ్డి జిల్లా సహకార అధికారికి సమాచార హక్కు చట్టం కింద వినతి పత్రం అందజేశారు. 2016 నుండి 2024 వరకు సంఘంలో జరిగిన లావాదేవీలు, ట్రయల్ బ్యాలెన్స్ షీట్, బ్యాలెన్స్ షీట్ కాపీలు, సంఘమునకు రావలసిన అనుమతుల లిస్ట్, సంఘం ఇవ్వవలసిన అనుమతుల లిస్ట్, సంఘంలో జరిగిన 8 సంవత్సరాల ఖర్చుల వివరములు, నివేదికలు, సంఘం యొక్క జనరల్ లేడ్జర్ లోని అన్ని విభాగంల ఖర్చుల వివరాలు క్లుప్తంగా ఇవ్వాలని ఆ వినతిలో కోరారు.

## ప్రమాదవశాత్తు ఎస్ఆర్కే డైరీలో పడి కార్మికుడి మృతి

సూర్య, జమ్మికుంట రూరల్



జమ్మికుంట మండలంలోని వెంకటేశ్వర్ల పల్లిలో గల ఎస్ఆర్కే డైరీలో కార్మికుడిగా పనిచేస్తున్న షేఖ్ ముజీజ్ (44) అనే కార్మికుడు ప్రమాదవశాత్తు ఈటీపీ ట్యాంకులో పడి మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మృతుడు నందిగామ గ్రామం, కృష్ణ జిల్లా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వాడని, గత 4 నెలలుగా వెంకటేశ్వర్లపల్లిలోని ఎస్ఆర్కే పాల డైరీ లో టెక్నికల్ ఆఫీసర్ గా పనిచేస్తున్నడని, సోమవారం విధులలో భాగంగా ఈటీపీ ట్యాంక్ ను చెక్ చేసే సమయంలో ప్రమాదవశాత్తు కాలు జారి ట్యాంక్ లో పడిపోగా గమనించిన తోటి కార్మికులు, సిబ్బంది జనరల్ మేనేజర్ మెచినేని మధు వెంటనే అతని బయటకు తీసి ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించగా డాక్టర్ పరీక్షించి మృతి చెందినట్లు నిర్ధారించినట్లు తెలిపారు. మృతుని భార్య షేఖ్ కరీమా ఇచ్చిన ఫిర్యాదు మేరకు జమ్మికుంట సిఐ వరగంటి రవి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనము

సూర్య కరీంనగర్ ప్రతినిధి



కరీంనగర్ లో శ్రీనివాస ఉన్నత పాఠశాల 2002-03 బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనము జరిగినది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా సేవలు అందించిన రాజ మహేంద ర్ రెడ్డి, అధ్యాపక బృందం హాజరు అయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రాజమహేందర్ రెడ్డి మాట్లాడుతూ శ్రీనివాస ఉన్నత పాఠశాలకు వారితో ఉన్న సంబంధాన్ని, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు . ఈ పాఠశాల ప్రతి విద్యార్థికి విద్యతోపాటు ఈ సమాజానికి ఉపయోగపడేలా ఎంతోమంది విద్యార్థులను తయారు చేశామని వారి అనుభవాలను తెలిపారు. తల్లిదండ్రులను వృద్ధాప్యంలో జాగ్రత్తగా చూసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు శ్రీ రాజేశ్వర్ రెడ్డి , భగవాన్ దాస్ , రామ్మోహన్ రావు, వేణుమూర్తి , విశ్వనాథం , సత్యనారాయణ మారుతి మోహన్ రావు , రామనంద్ ,రేణుక మేడం రామ మేడం,అలాగే పూర్వ విద్యార్థులు శ్రీ మిర్యాలకర్ మునీందర్, రాజేష్, శబొద్దీంన్, గంగరాజు మహేష్, రాధిక, చందన, పూర్వ విద్యార్థులు హాజరయ్యారు.

## నాణ్యతకు నమ్మకానికి మారుపేరు శక్తి డెయిరీ పాల ఉత్పత్తులు

– కరీంనగర్ లో శక్తి మిల్క్ పార్లర్ ప్రారంభోత్సవం..

– ప్రారంభించిన అసిస్టెంట్ జనరల్ మేనేజర్ పుల్లూరి సాగర్...

సూర్య కరీంనగర్ ప్రతినిధి



అందరికీ అందుబాటులో పాల ఉత్పత్తులు అమ్మకానికి ఉన్నా యని, నమ్మకానికి నాణ్యతకు మారుపేరుగా శక్తి డెయిరీ పాల ఉత్పత్తులు నిలుస్తున్నా యని,వి నియోగ దారులకు నాణ్యమైన పాల ఉత్పత్తులను విక్రయించాలని శక్తి డెయిరీ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ పుల్లూరి సాగర్ రావు, జనరల్ మేనేజర్ రాధాకృష్ణలు పిలుపునిచ్చారు.శక్తి మిల్క్ పార్లర్ ను శక్తి డెయిరీ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ పుల్లూరి సాగర్ రావు జనరల్ మేనేజర్ రాధాకృష్ణ ల చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినియోగదారులకు నాణ్యమైన పదార్థాలను విక్రయించాలని సూచించారు.అందరికీ అందుబాటులో వుండే విధంగా పార్లర్ ను ఏర్పాటు చేయడం అభినందనీయం అని,పార్లర్ ను ప్రజలు,విని యోగదారులు సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు.శక్తి డైరీ అన్ని రకాల పాలు ,పెరుగు, నెయ్యి, పన్నీరు, దుద్ పేడ, లస్సీ బటర్ మిల్క్, బాదం మిల్క్, బాసుంది, కోవా ఉత్పత్తులు స్వచమైన, నాణ్యత ప్రమాణాలతో తయారు చేయబడి వినియోగదారులకు అందించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్ర మంలో పార్లర్స్ మేనేజర్ డీ.జాన్సన్,రిజిన్ సేల్స్ రమేష్,మదన్ మోహన్ రెడ్డి , ఎస్క్యూటివ్ సురేష్,పార్లర్ నిర్వహకుడు దాసరి కృష్ణ,వేణు, కుమార్ పాల్గొని శక్తి డైరీ మేనేజ్మెంట్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఘనంగా మాజీ మంత్రి హరీష్ రావు జన్మదిన వేడుకలు

సూర్య, వీణవంక



తన్నీరు హరీష్ రావు టీం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు ఆధ్వర్యంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు జన్మదిన వేడుకల సందర్భంగా వీణవంక మండలం రామకృష్ణాపూర్ గ్రామంలోని ఉపాధి హామీ కూలీలకు పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ స్వరాష్ట్రం కోసం అహర్నిశలు కృషిచేసి ఎన్నో పోరాటాల ఫలితంగా సాధించిన తెలంగాణలో బంగారు తెలంగాణ కోసం బాటలు వేసే దిశగా పనిచేశాడని, యువతరానికి ఆదర్శప్రాయ నాయకుడు హరీష్ రావు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తన్నీరు హరీష్ రావు టీం రాష్ట్ర నాయకులు యరా సుమన్, గడ్డం అజయ్, తిరుపతి, శ్రీధర్, జతిన్ వర్మ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అమ్మ ఆదర్శ పాఠశాలలను సందర్శించిన డిఈఓ

సూర్య, చొప్పదండి



చొప్పదండి మండలంలోని అమ్మ ఆదర్శ పాఠశాలలను జిల్లా విద్యాధికారి జనార్దన్ రావు సోమవారం సందర్శించారు. కొలిమికుంట ఎంపీపీఎస్, ఎంపీపీఎస్ ఎస్టీఆర్ కాల నీ, ఎంపీపీఎస్ కుర్మపల్లి, ఎంపీపీఎస్ కాట్నపెల్లి, జడ్పిహెచ్ఎస్ కాట్నపెల్లి పాఠశాలల ను సందర్శించారు.అక్కడ జరుగుతున్న పనుల పనితీరును అడిగి తెలుసుకున్నారు.అమ్మ ఆదర్శ పాఠశాలలో జరుగుతున్న పనులన్నీ రేపటిలోగా పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి అంబటి వేణు కుమార్, రుక్మాపూర్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు రాఘు కిషోర్, రాగంపేట కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు లచ్చయ్య, ప్రధాన ఉపాధ్యాయులు సిఆర్పిలు పాల్గొన్నారు.

## జెఎల్ఎం అధికారి రత్నంకు పరామర్శ

సూర్య, వీణవంక



వీణవంక మండలం మామిడాలపల్లిలో జెఎల్ఎం గా కరెంటు డిపార్ట్ మెంట్ లో పనిచేస్తున్న రత్నం ప్రమాదవశాస్తూ స్తంభం నుంచి కింద పడడంతో నడుము కి గాయాలు అయ్యాయి. విషయం తెలుసుకున్న ఎంపీటీసీ రజిత పుల్లారెడ్డి, తెలంగాణ రజక సంఘాల వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పూసాల సంపత్ రజక లు సోమవారం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రత్నంను పరామర్శించి డాక్టర్ తో మాట్లాడి త్వరగా కోలుకునేలా చికిత్స అందించాలని సూచించారు.

## ఫ్రీ బస్సు కష్టాలు.. ప్రమాదకర స్థితిలో ప్రయాణం..

- బస్సుల కోసం పడిగాపులు

సూర్య మెట్‌పల్లి:-
తెలంగాణలో మహాలక్ష్మీ పథకంలో భాగంగా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించిన సంగతి తెలిసిందే. దీంతో కొద్ది రోజుల నుంచి బస్సుల్లో రద్దీ భారీగా పెరిగింది. ఈ పథకం స్టార్ట్ చేసి ఐదు నెలలు కూడా పూర్తి కాకముందే ప్రజలు పలు ఇబ్బందులు పడుతూ ఇంటికి చేరుకుంటున్న పరిస్థితి కనిపిస్తోంది. బస్సులు ఎక్కువగా లేకపోవడంతో ప్రతి రోజు ఫుట్ బోర్డు ప్రయాణం చేస్తూ ఇంటికి వెళ్తున్నారు. బస్సులో కెపాసిటీకి మించి జనం ఎక్కడంతో కనీసం నిల్చోడానికి కూడా స్థలం ఉండటం లేదు. ఓ వైపు కళాశాలలు ప్రారంభం కావడం పాఠశాలల విద్యార్థులకు సెలవులు పూర్తి కావస్తుండడంతో ప్రజలు తీర్థయాత్రలు, ఫంక్షన్ లు అంటూ ఆయా ప్రాంతాలకు ప్రయాణిస్తున్నారు. ఇందులో మహిళలు ఎక్కువగా ఉండడంతో సోమవారం మెట్‌పల్లి బస్టాండ్ ఆవరణ ప్రయాణికులతో రద్దీగా మారింది. బస్టాండ్ లో స్థలం సరిపోకపోవడంతో ప్రయాణికులు బస్సుల కోసం ఎండలో నిల్చోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. సమయానికి బస్సులు రాకపోవడం ఇతర డిపోల నుండి వచ్చిన బస్సులలో ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉండడంతో ప్రయాణికులు బస్సులో సీటు సంపాదించుకునేందుకు బస్సుల వెంట



పరిగెత్తిన దృశ్యాలు సూర్య దిన పత్రిక కెమెరాకు చిక్కాయి. ఇప్పటికైనా మెట్‌పల్లి ఆర్టీసీ డిపో అధికారులు స్పందించి అదనపు బస్సులను ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## సీనియర్ సిటిజెన్ల ఆధ్వర్యంలో ప్రపంచ సైకిల్ దినోత్సవం

సూర్య జగిత్యాల
సైకిల్ తొక్కడం వలన ఆరోగ్యం పదికాలాలపాటు పదిలంగా ఉంటుందని తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షులు హరి ఆశోక్ కుమార్ అన్నారు. సోమవారం ప్రపంచ సైకిల్ దినోత్సవ ఒను జిల్లా కేంద్రంలోని అసోసియేషన్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమ్మడి రాష్ట్ర సైకిళ్ల డీలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడుగా సేవలందించిన జగిత్యాల పట్టణ ప్రముఖులు స్వర్గీయ పుప్పాల నారాయణ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తమ తండ్రి పుప్పాల నారాయణ యాదిలో ముగ్గురు పేద విద్యార్థులకు సైకిళ్ళు హరి ఆశోక్ కుమార్,పుప్పాల నర్సింగా రావు,పుప్పాల కిశోర్ కుమార్ లు బహుకరించారు. అనంతరం హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ 2018 ఏప్రిల్ లో ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశం ప్రతి సంవత్సరం జూన్ 3న ప్రపంచ సైకిల్ దినోత్సవంగా ప్రకటించిదన్నారు. సైకిల్ వాడకం వలన కలిగే ప్రయోజనాలను వివేకానంద స్టేడియంలో హరి ఆశోక్ కుమార్ సైకిల్ తొక్కుతూ విద్యార్థి జేఏసి ప్రతినిధులకు వివరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటీజేన్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విష్వనాథం,కోశాధికారి వెల్ముల ప్రకాష్ రావు,ఉపాధ్యక్షులు బొల్లం విజయ్,పి.హన్మంత రెడ్డి,ఎం.డి.యాకూబ్, విద్యార్థి జేఏసి ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు దోనూరి భూమాచారి, పెన్షనర్స్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి కే.సత్యనారాయణ,సంయుక్త కార్యదర్శులు దిండిగాల విట్ఠల్, సీనియర్ సిటీజేన్స్ పట్టణ అధ్యక్షుడు పి.సతీశ్ రాజ్,కోశాధికారి సింగం గంగాధర్, కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం,మెట్ పల్లి అధ్యక్షుడు ఒజ్జల బుచ్చిరెడ్డి, మల్యాల అధ్యక్షుడు ముకుంద దేవరెడ్డి, సయ్యద్ యూసుఫ్,యాకూబ్ హుస్సేన్, విజయ లక్ష్మీ,జలజ, వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే కు ఘన నివాళులు అర్పించిన కృష్ణారావు

సూర్య, కోరుట్ల టౌన్


మెట్‌పల్లి మాజీ శాసనసభ్యులు దివంగత కొమిరెడ్డి రాములు జయంతి సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులూ జువ్వాడి కృష్ణ రావు ఘన నివాళులు అర్పించి, రాములు చిత్రపటానికి పూలమాలవేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా కృష్ణ రావు మాట్లాడుతూ పేద ప్రజల అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్, కోరుట్ల నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఏలేటి మహిపాల్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడు నయీమ్, వేగ్యారపు మురళి, కటుకం చంద్రశేఖర్, కడకుంట్ల గంగాధర్, జాకి రియాజ్, సోగ్రాభి, ఆనంద్ గౌడ్,ఐండ్ల గణేష్, పెరుమాండ్ల నారాయణ గౌడ్, తేలు రాజకుమార్ తదితరులు ఉన్నారు.



## బండి సంజయ్, గంగుల కమలాకర్ లను కలిసిన జగిత్యాల మున్నూరుకాపు సంఘం

సూర్య జగిత్యాల
మున్నూరుకాపు సంఘం జగిత్యాల జిల్లా కార్యవర్గం సోమవారం కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్‌లను వేరు వేరుగా వారి - వారి కార్యాలయాలలో మర్యాద పూర్వకంగా కలిశారు. వారిని సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ బండి సంజయ్, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ లు జిల్లా అధ్యక్షుడు వొద్నాల రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి చిట్ల రమణ లకు, కార్యవర్గానికి బండి సంజయ్, గంగుల కమలాకర్ లు శుభాకాంక్షలు తెలిపారు. మున్నూరు కాపుల అభ్యున్నతికి ఎల్లవేళలా మావంతు సహాయ సహకారాలు వుంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది రాచకొండ శ్రీరాములు, మాజీ కౌన్సిలర్ లైశెట్టి వెంకన్న, బండారి విజయ్, జగిత్యాల కౌన్సిలర్ కూసరిఅనిల్, అత్తినేని నరేష్, వొద్నాల రమేష్ అనంతుల మహేష్, చల్ల హరీశంకర్, తీగల వెంకన్న, ముద్దం శ్రీనివాస్, ప్రముఖ ఉద్యమ కారుడు చుక్క గంగారెడ్డి, జంగిలి కృష్ణా నందా రెడ్డి, ఆరే మల్లేశం, కొల్లూరి గంగాధర్, అక్కినేని నరేష్, మున్నూరు కాపు కుల బాంధవులు పాల్గొన్నారు.

## ఎన్సిసి క్యాంప్ ను పూర్తిచేసుకున్న ఎల్ జి ఎస్ విద్యార్థులు

సూర్య కోరుట్ల టౌన్
పట్టణంలోని లిటిల్ జీనియస్ హైస్కూల్ కు చెందిన 25 మంది విద్యార్థులు కరీంనగర్ లోని పారామిత పాఠశాలలో పది రోజులపాటు ఎన్సీసీ క్యాంపుకు హాజరయ్యారు. ఈ కంబైన్డ్ అన్యువల్ ట్రైనింగ్ క్యాంప్ లో విద్యార్థులకు మ్యాప్ రీడింగ్, వెపన్ ట్రైనింగ్, యోగ ,పెరేడ్, ఫిజికల్ ట్రైనింగ్ మొదలగు అంశాలపై శిక్షణను ఇచ్చారు. అనంతరము వీరు ఎన్సిసి ఏ సర్టిఫికెట్ పొందేందుకు అర్హత పరీక్ష రాయనున్నారు. విజయవంతంగా ఎన్సిసి శిక్షణ పూర్తి చేసుకొని తిరిగి వచ్చిన విద్యార్థిని,విద్యార్థులను ఎన్సిసి ట్రైనింగ్ ఆఫీసర్ సంఘ మహేష్ ను పాఠశాల కరస్పాండెంట్ బండి మహదేవ్ అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు,ప్రిన్సిపల్, సిబ్బంది పాల్గొన్నారు.



## రాజమహేంద్రవరంలో బెస్ట్ ఆర్టిస్ట్ గా అవార్డు అందుకున్న ఆచార్య గాలిపెల్లి చోళేశ్వర్ చారి

సూర్య గొల్లపల్లి


డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా క్రియేటివ్ ఆర్ట్ అకాడమీ ఆఫ్ ఆర్ట్ అండ్ ఫైన్ ఆర్ట్ చిత్రకళ సంస్థ అంజి ఆధ్వర్యంలో నిర్వహించిన చిత్రకళ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలకు సంబంధించిన చిత్రాల పోటీల్లో గొల్లపల్లి మండలం రాఘవపట్నం గ్రామానికి చెందిన ప్రముఖ చిత్రకారుడు కవి, సూక్ష్మ కళాకారుడు ఆచార్య గాలిపెల్లి చోళేశ్వర్ చారి ఉత్తమ చిత్రకారుడిగా అవార్డు దక్కించుకున్నారు. రాజమహేంద్రవరంలోని అనుపమ హొటల్లో ఆదివారం చిత్రకళా ప్రదర్శన జరిగింది. ఈ పోటీలో 40 మంది చిత్రకారులు వారి చిత్రాలను ప్రదర్శించారు చిత్రకారులకు ఈ ప్రదర్శనలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి రాజమహేంద్ర ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూట్ స్పోర్ట్స్ అకాడమీ అధినేత %ఖ% విశ్వేశ్వర రెడ్డి మరియు అనుపమ హొటల్స్ అధినేత మైత్రి, ప్రముఖ అంతర్జాతీయ నకచిత్రకారులు, గిన్నిస్ బుక్ రికార్డు హొల్డర్ డాక్టర్. పరస రవి, 64 కలల డాక్యుమెంట్ అధినేత వై.కళాసాగర్, ఆకొండి అంజనేయులు ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. అనంతరం ఉత్తమ చిత్రకారుడుగా ఆచార్య గాలిపెల్లి చోళేశ్వర్ చారిని వారి యొక్క అద్భుత నైపుణ్యాన్ని అభినందిస్తూ వారి చేతుల మీదుగా అవార్డును అందజేసి ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ అవార్డు రావడం పట్ల జగిత్యాల జిల్లాకు చెందిన కవులు , చిత్రకారులు రాఘవపట్నం గ్రామ ప్రజలు మండల నాయకులు అభినందనలు తెలియజేశారు.

## పారిశుధ్యంపై స్పెషల్ డ్రైవ్

- మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్

సూర్య జగిత్యాల


శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ ద్వారా జగిత్యాలను పరిశుభ్రత తో మరింత మెరుగుపరుస్తామని జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ అన్నారు. సోమవారం పారిశుధ్యంపై స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు..జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ ప్రాంతం నుంచి పలు వీధుల్లో ఉన్న రోడ్లపై మురుగునీరు నిల్వకుండా చర్యలు చేపట్టాలని, చెత్తను రోడ్లపై వేయకుండా మున్సిపల్ ట్రాక్టరులో వేయాలని ప్రజలకు సూచించారు. రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని సీజనల్ వ్యాధులను పారదోలేందుకు మున్సిపల్ చైర్పర్సన్ ఈ స్పెషల్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. స్పెషల్ డ్రైవ్‌లో పాల్గొని, పారిశుద్ధ్య కార్యక్రమాలను పర్యవేక్షించారు. పారిశుధ్య పనుల్లో నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదన్నారు. డోర్ టు డోర్ చెత్త సేకరణ వాహనలను ప్రతీరోజు నడిపేలా చూడాలని సూచించారు. అధికారులు, సిబ్బంది సమన్వయంతో పని చేయాలని చెప్పారు. శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ లో రోడ్ల వెంబడి ఉన్న చెత్తను, పిచ్చి మొక్కలను తొలగించి, డ్రైనేజీలు ఎప్పటి కప్పుడు శుభ్రపరుస్తూ సీజనల్ వ్యాధులకు దూరం ఉండాలంటే వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలని ప్రజలకు తెలియజేయలని శానిటేషన్ అధికారులు సిబ్బందిని ఆదేశించారు. ఈకార్యక్రమంలో 38వ వార్డు కౌన్సిలర్ దాసరి లావణ్య ప్రవీణ్ గారు 12వ వార్డు కౌన్సిలర్ నక్క జీవన్ శానిటేషన్ అధికారులు సిబ్బంది .పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

సూర్య గొల్లపల్లి
గొల్లపల్లి మండలం రాఘవపట్నం గ్రామానికి చెందిన పుట్ట మధు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించగా ఆయన కుటుంబ సభ్యులకు సోమవారం ప్రజలు ఆర్థిక సాయం అందజేశారు. గ్రామ ప్రజలు, గంగదేవి పల్లి ప్రజలు చందాల రూపకంగా రూ 82000వేల రూపాయలు జమ చేసి ఆర్థిక సాయంగా అందజేసారు.



# కౌంటింగ్ కేంద్రాల వద్ద పటిష్టమైన భద్రత

**-733 మంది పోలీసులు, 6 స్పెషల్ పార్టీ, 2 ప్లటూన్ల కేంద్ర బలగాలతో బందోబస్తు**
**-ఓట్ల లెక్కింపు తర్వాత విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదు**
**-పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాసులు**

**సూర్యగోదావరిఖని**



రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాలోని ఎన్నికల కౌంటింగ్ కేంద్రాల వద్ద పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టడం జరిగిందని, ప్రజలు పోలీసులకు సహకరించాలని పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాసులు కోరారు. పెద్దపల్లి జిల్లాలో రామగిరి పోలీస్ స్టేషన్ పరిధిలోని జెఎన్ టియు కళాశాల, మంచిర్యాల జిల్లా ముల్కల లో ఉన్న హైజా ఇంజనీరింగ్ కళాశాలలో కౌంటింగ్ కేంద్రాల వద్ద భారీ పోలీసు బందోబస్తు తో పాటు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టడం జరిగిందని పేర్కొన్నారు. ఐజా ఇంజనీరింగ్ కళాశాల లోని కౌంటింగ్ సెంటర్ వద్ద ఐదుగురు ఏసీపీలు, 14 మంది సీఐ లు, 40 మంది ఎస్ఐలు, 112 మందిఏఎస్ఐ, హెడ్ కానిస్టేబుళు ,, కానిస్టేబుళ్లు 96 మంది, ఉమెన్ హెడ్ కానిస్టేబుల్, ఉమెన్ కానిస్టేబుళ్ళు 21 మంది, హెూంగార్డ్స్ 80 మొత్తం 368 మందితోపాటు మూడు స్పెషల్ పార్టీలు, ఒక ప్లటూన్ కేంద్ర బలగాల సిబ్బంది పహారాలో కౌంటింగ్ జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా పెద్దపల్లి జోన్ రామగిరి లోని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల లోని కౌంటింగ్ సెంటర్ వద్ద ఐదుగురు ఏసీపీ లు, 16 మంది సీఐలు, 36 మంది ఎస్ఐ లు, 99 మంది ఏఎస్ఐ, హెడ్ కానిస్టేబుళ్లు, 102 మంది కానిస్టేబుళ్లు, 22 మంది ఉమెన్ హెడ్ కానిస్టేబుల్, ఉమెన్ కానిస్టేబుళ్లు, 87 మంది హెూంగార్డ్స్ మొత్తం 365 మంది తో పాటు, మూడు స్పెషల్ పార్టీలు, 1 ప్లటూన్ కేంద్ర బలగాల సిబ్బందిని కౌంటింగ్ బందోబస్తు కు ఉపయోగించడం జరుగుతుందని సీపీ తెలిపారు. రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్ లలో ముఖ్యంగా కౌంటింగ్ కేంద్రాల పరిసర ప్రాంతాలలో మంగళవారం ఉదయం 6 గంటల నుండి బుధవారం ఉదయం 6 గంటల వరకు 144 సెక్షన్ అమలులో ఉంటుందనే విషయాన్ని ప్రజలు, అన్ని రాజకీయ పార్టీల బాధ్యులు, నాయకులు, కార్యకర్తలు గమనించాలని కోరారు. కౌంటింగ్ కేంద్రాల పరిసర ప్రాంతాల్లో ఒక కిలోమీటర్ రేడియస్ వరకు ప్రజలు గుమిగూడవద్దని, ఎవ్వరూ కూడా టపాసులు కాల్చరాదని స్పష్టం చేశారు. కౌంటింగ్ ప్రాంతం వద్ద " పోలీస్ పికెట్" ఏర్పాటు చేయడం జరిగిందని, ఎన్నికల రిటర్నింగ్ అధికారి జారీ చేసిన ఫోటో గుర్తింపు కార్డు భద్రతా సిబ్బందికి చూపిస్తేనే కౌంటింగ్ కేంద్రంలోకి అనుమతించడం జరుగుతుందని, మొబైల్ ఫోన్లు, అగ్గిపెట్టెలు, లైటర్ల వంటి నిషేధిత వస్తువులను కౌంటింగ్ హాల్లోకి తీసుకెళ్లకూడదని సూచించారు. గెలుపొందిన అభ్యర్థులు డిసెంబర్ 4న విజయోత్సవ ర్యాలీలు నిషేదమని, విజయోత్సవ ర్యాలీలకు నిర్వాహణకు సంబందిత పోలీస్ అధికారుల నుంచి లిఖిత పూర్వకంగా అనుమతి పొందాల్సి ఉంటుందని తెలిపారు. ప్రతీ ఒక్కరు పోలీసులకు, రెవెన్యూ సిబ్బందికి, కౌంటింగ్ సిబ్బంది కి సహకరించాలని సీపీ సూచించారు. ఎవరైన ఎన్నికల ప్రవర్తన నియమావళి పాటించకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తే చట్ట పరిధిలో కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



వారంతా చిన్ననాటి స్నేహితులు..ఒకేచోట చదువుకున్నారు.. పదో తరగతి పూర్తయ్యాక కొంతమంది ఉద్యోగాల్లో స్థిరపడగా, మరికొంత మంది వ్యాపారం, ఇతర రంగాల్లో కొనసాగుతున్నారు.19 సంవత్సరాల తర్వాత పూర్వ ఉపాధ్యాయులు పూర్వ విద్యార్థులంతా ఆత్మీయ పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఏర్పాటు చేసుకొని కలుసుకున్నారు. వారంతా ఆనాటి పాత రోజులు గుర్తుకొస్తున్నాయని పేర్కొన్నారు. కాల్వశ్రీరాంపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2003-04 సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న మంది పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. అప్పటి విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఆహ్వానించి పాదాభివందనాలు చేశారు. 19 సంవత్సరాల తర్వాత అప్పటి స్నేహితులను కలుసుకోవడంతో వారి ఆనందానికి అవధులు లేవు ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకొని యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యాబుద్ధులు నేర్పిన గురువులను శాలువాలతో సన్మానించి మెమెంటోల్లు అందజేశారు. అప్పటి స్కూల్లో చదువుకున్న కాలంలో మధుర జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ పూర్వ విద్యార్థులు పూర్వ ఉపాధ్యాయులు ఆనందంగా గడిపారు.ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ 19 సంవత్సరాల తర్వాత తోటి స్నేహితులను, పూర్వ ఉపాధ్యాయులను కలుసుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఆహ్వానించగానే వచ్చిన పూర్వ ఉపాధ్యాయులకు మాకు తోటి స్నేహితులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

**-ఏబీవీపీ పెద్దపల్లి జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్**

**సూర్య పెద్దపల్లి టౌన్**



అక్రమంగా పాఠ్యపుస్తకాలు అమ్ముతూ, అధిక ఫీజులు వసూలు చేస్తున్న కార్పొరేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి అని ఏబీవీపీ పెద్దపల్లి జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్ అన్నారు.అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ పెద్దపల్లి శాఖ ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బండి రాజశేఖర్ మాట్లాడుతూ పాఠ్యపుస్తకాలను అమ్ముతూ, విద్యార్థుల తల్లిదండ్రులను వేధిస్తూ వివిధ రకాల పేర్లతో అధిక ఫీజులు వసూలు చేస్తున్న కార్పొరేట్, ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని అన్నారు. 1994 సంవత్సరంలో ప్రభుత్వం తీసుక వచ్చిన జీవో నెంబర్ 1 ప్రకారం ఎలాంటి లాభాపేక్ష లేకుండా విద్యాసంస్థలు పనిచేయాలని చెప్తున్న వాటిని ఏ కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలలు పాటించకుండా ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కుతూ ధనార్జనే ధ్యేయంగా డొనేషన్లు, స్పెషల్ ఫీజులు, బస్సు ఫీజు, యూనిఫామ్ ఫీజు, బుక్స్ ఫీజ్ అని వివిధ రకాల పేర్లతో విద్యార్థుల తల్లిదండ్రులను మానసికంగానూ వేధిస్తూ అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. అదే విధంగా 2009 లో వచ్చిన జీవో నెంబర్ 91 ప్రకారం కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలలు టెక్నో, ఈ టెక్నో, డిజి, టాలెంట్, ఒలింపియాడ్ అనే బ్రాండ్ పేరుతో పాఠశాల వద్దని పాఠ్యపుస్తకాలను అమ్మొవద్దని ఉన్న వాటిని కూడా కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాల పట్టించుకోవడంలేదని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం, విద్యాశాఖ అధికారులు మొద్దునిద్ర వీడి, స్పందించి అధిక ఫీజులు వసూలు చేస్తున్న పాఠ్య పుస్తకాలు అమ్ముతున్న కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలలు గుర్తింపును రద్దుచేసి వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శ్రీపతి సాయి తేజ, జోనల్ ఇంచార్జ్ అరవింద్, నాయకులు సందీప్, విఘ్నేష్, విశ్వేశ్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన కమిటీ నియామకం

**సూర్య-పెద్దపల్లి టౌన్ం**



పెద్దపల్లి జిల్లా సిమెంట్ మరియు స్టీల్ అసోసియేషన్ ఏర్పాటు చేశారు. జిల్లా గౌరవ అధ్యక్షుడిగా మాసాడి రాజేశ్వర్ రావు, జిల్లా అధ్యక్షుడిగా ఏరువాక ( బండ ) మల్లన్న, ప్రధాన కార్యదర్శిగా జోగినిపెల్లి అంజిత్ రావు, కోశాధికారి అడిచెర్ల దయాకర్ మరియు కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## బాధిత కుటుంబానికి బియ్యం వితరణ చేసిన సారయ్య గౌడ్

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలం గంగారం గ్రామానికి చెందిన ఇటీవల మృతి చెందడంతో బాధిత కుటుంబానికి కాల్వ శ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ స్థానిక నాయకుల ద్వారా బియ్యం అందించారు. తమ కుటుంబ పరిస్థితులను తెలుసుకొని బియ్యాన్ని అందించిన సారయ్య గౌడ్ కు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు నేదురు రమేష్ నాయకులు కాల్వ వేమారెడ్డి, నాగిరెడ్డి శ్రీనివాస్, ముస్కు కొండయ్య, అనుముల శంకర్, ఎండి రహీం, సకినాల సదయ్య, నేదురు సతీష్ తదితరులున్నారు.

## నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

**- మండల వ్యవసాయ అధికారి నాగార్జున**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



విత్తన దుకాణాల్లో నకిలీ విత్తనాలు విక్రయిస్తే చర్యలు తప్పవని మండల వ్యవసాయ అధికారి నాగార్జున పేర్కొన్నారు.సోమవారం కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని పలు విత్తన దుకాణాల్లో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా దుకాణాలలోని వివిధ రకాల రిజిస్టర్ లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలని సూచించారు. దుకాణంలో రైతులకు అర్థమయ్యే విధంగా బోర్డులు ఏర్పాటు చేయాలని, విత్తనాలు, ఎరువులు, క్రిమి సమారక మందులు దుకాణాల్లో నిబంధనల ప్రకారం విక్రయించాలన్నారు. లేనియెడల లైసెన్సులు రద్దు చేస్తూ, చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. మందుల, ఎరువుల,విత్తనాల దుకాణదారులు రైతులకు సహకరించాలని సూచించారు.

## పెద్దపల్లి జిల్లాకు అంబేద్కర్ పేరు పెట్టాలి

**సూర్య-పెద్దపల్లి టౌన్**



పెద్దపల్లి జిల్లాకు బీ ఆర్ అంబేద్కర్ పేరు పెట్టాలని దళిత సంఘాల నాయకులు సీ ఎం రేవంత్ రెడ్డిని కోరారు. సోమవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో పలువురు నాయకులు మాట్లాడారు. బడుగు బలహీన వర్గాలకు ఎస్సి, ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాలకు రిజర్వేషన్ కలిపించిన మహనీయులని వారి పేరును అంబేద్కర్ జిల్లాగా మార్చాలని కోరారు. మహనీయుల ఆశయ సాధన సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు బొంకూరి కైలసం, దళిత నాయకులు కలవల మల్లేష్,తాంద్ర శ్రీనివాస్, మాస్ పట్టణ అధ్యక్షుడు కండె కరుణకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న వైష్ణవి రెస్టారెంట్ నిర్వాహకులు

**-పాడైపోయిన చికెన్, ఎక్స్పైరీ దాటిన పదార్థాలు**

**సూర్య గోదావరిఖని**



రామగుండం నగరపాలక సంస్థ పరిధిలోని కొన్ని హెూటల్స్‌లో పాడై పోయిన ఆహార పదార్థాలను వడ్డిస్తున్నారని ఇటీవల వరుసగా అధికారులకు ఫిర్యాదులు వెళ్తుండడంతో సోమవారం ప్రజా ఆరోగ్య విభాగం వారు స్థానిక హెూటల్ లపై మెరుపు దాడులు చేశారు. పట్టణంలోని ఐబి కాలనీ వైష్ణవి రెస్టారెంట్ లో నిలువ ఉంచిన చికెన్, గడువు తేదీ దాటిన పదార్థాలతో ఆహారాన్ని తయారు చేస్తున్నారనే విషయాన్ని గుర్తించారు. ఈ తనిఖీలలో నిల్వ ఉంచి పాడైపోయిన చికెన్, గడువు తేదీ దాటిపోయిన పదార్థాలతో ఆహారం తయారు చేయడానికి గుర్తించిన సిబ్బంది, రూ.10 వేల జరిమానా విధించి, చట్ట ప్రకారం సదరు రెస్టారెంట్ నిర్వాహకులపై పై చర్యలు తీసుకోవడానికి ఫుడ్ సేఫ్టీ అధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు నగర పాలక సంస్థ అధికారులు తెలిపారు. ఈ తనిఖీలలో రామగుండం నగర పాలక సంస్థ సానిటరీ ఇన్స్పెక్టర్ లు శ్యామ్, నాగ భూషణం, సునీల్, హెల్త్ అసిస్టెంట్ లు కిరణ్, వైకుంటం, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు

**సూర్య సిరిసిల్ల టౌన్**

భారత రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల ముగింపు వేడుకలు జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ పిలుపుమేరకు రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఆ పార్టీ నాయకులు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.సిరిసిల్ల ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు,బ్రెడ్ పంపిణీ చేశారు.అనంతరం పాత బస్టాండ్ లోని అమర వీరుల స్థూపానికి ఘన నివాళులర్పించారు. పూలమాలలు సమర్పించి అమరులను గుర్తు చేసుకుంటూ పాటలు పాడారు.తదనంతరం తెలంగాణ భవనంలో జాతీయ జెండాను జడ్పీ చైర్పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవరెడ్డి ఆవిష్కరించగా,పార్టీ జెండాను జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య ఆవిష్కరించి జెండా వందనం చేపట్టారు.తర్వాత జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా మానకొండూరు మాజీ ఎమ్మెల్యే,



సాంస్కృతిక సారథి మాజీ చైర్మన్ రసమయి బాలకిషన్ హాజరై మాట్లాడుతూ దశాబ్దికాలంగా తెలంగాణ అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతున్న తరుణంలో ప్రస్తుతం కేసీఆర్ ముఖ్యమంత్రిగా లేకపోవడం బాధగా ఉందన్నారు.ఉద్యమ కాలంలో సమైఖ్య మంత్రులు,పోలీసులు ఎన్ని అడ్డంకులు పెట్టిన ఎదురెల్లి పోరాటం చేసి, తెలంగాణ రాష్ట్రాన్ని సాధించింది గులాబి జెండా అని మనం గర్వంగా చెప్పుకోవాలన్నారు. తెలంగాణకు జరుగుతున్న అన్యాయాలపై తన పదవులను సైతం త్యాగం చేసి ఉద్యమ బాట పట్టిన ఘనత కెసిఆర్ కే దక్కిందన్నారు.నాడు జై



తెలంగాణ అంటే నక్సలైట్ అనే ముద్ర వేశారని, అవసరమైతే బూటకపు ఎన్కౌంటర్లు చేసిన సందర్భాలు ఉన్నాయని గుర్తు చేశారు.ఎంతో మంది త్యాగాల పునాదులపై తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని,ప్రస్తుత ప్రభుత్వం సోనియాగాంధీని దేవతగా వర్ణించడం సిగ్గుచేటు అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గూడూరు ప్రవీణ్,పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి,మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళా చక్రపాణి,వేములవాడ మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి,జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, అన్ని మండలాల పార్టీ అధ్యక్షులు,ఎంపీటీసీలు, జడ్పీటీసీలు,ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని విజయవంతం చేద్దాం

**సూర్య సిరిసిల్ల టౌన్**



ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈనెల ఐదున సిరిసిల్లలో సమావేశ నిర్వహిస్తున్నట్లు తెలంగాణ సహజ వనరుల పరిరక్షణ సమితి రాష్ట్ర వ్యవస్థాపకులు బొడ్డు దేవయ్య తెలిపారు.సిరిసిల్ల ప్రెస్ క్లబ్బు లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ జూన్ 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని సిరిసిల్ల చేనేత వస్త్ర వ్యాపార సంఘంలో సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.జిల్లాలోని సామాజిక ఉద్యమకారులు, మేధావులు,ఉద్యోగస్తులు, విద్యార్థులు,కార్మికులు, యువత,మహిళలు, కర్షకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఇసుక, గుట్టలు,అడవి ప్రాంతం అన్యాక్రాంతం అవుతున్న సందర్భంలో సహజ వనరులను రక్షించుకోవాల్సిన అవసరం మన అందరిపై ఉందని గుర్తు చేస్తూ ఈ సమావేశ%శీ% నిర్వహిస్తున్నట్లు అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంద్రగిరి గోపాలస్వామి,రాష్ట్ర కోశాధికారి వాసం మల్లేశం యాదవ్,జిల్లా కమిటీ నాయకులు ఎడ్ల రాజకుమార్, చొప్పదండి లక్ష్మణ్,బిజెపి నాయకులు పత్తిపాక సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యానికి సైకిల్ సవారి ఉత్తమ మార్గం

**- బిజెపి కరీంనగర్ పార్లమెంటరీ నియోజకవర్గ కన్వీనర్ ఆడెపు రవి**

**సూర్య రాజన్న సిరిసిల్ల**



ఉరుకులు పరుగుల జీవితంలో ఆరోగ్యంగా ఉండేందుకు సైకిల్ పై సవారి ఉత్తమ మార్గమని బిజెపి కరీంనగర్ పార్లమెంటరీ నియోజకవర్గ కన్వీనర్ ఆడెపు రవీందర్ అన్నారు. ప్రపంచ సైకిల్ దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రింట్ మీడియా డిస్ట్రిబ్యూషన్ అసోసియేషన్ ఆదేశాల మేరకు రాజన్న సిరిసిల్ల జిల్లా న్యూస్ పేపర్ డిస్ట్రిబ్యూషన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన అసోసియేషన్ గౌరవాధ్యక్షులు ఆడెపు రవి మాట్లాడుతూ చిన్నచిన్న దూరాలలో పనులను సైకిల్ ద్వారా చేసుకుంటే ఆరోగ్యంతో పాటు పర్యావరణాన్ని రక్షించిన వారిమవుతామన్నారు. సైక్లింగ్ అనేది అన్నింటిని మించిన గొప్ప వ్యాయామం అన్న ఆయన,ప్రతి ఒక్కరూ సైక్లింగ్ ను అలవాటు చేసుకోవాలని కోరారు. రాజన్న సిరిసిల్ల జిల్లా న్యూస్ పేపర్ డిస్ట్రిబ్యూషన్ అసోసియేషన్ అధ్యక్షులు ఎల్లే రాజేంద్రప్రసాద్, ప్రధాన కార్యదర్శి పోచంపల్లి రాజు ,ఉపాధ్యక్షులు గొల్లపల్లి మల్లేశం, కోశాధికారి బొద్దుల బాలకృష్ణ, కార్యవర్గ సభ్యులు, పేపర్ బాయ్స్ పాల్గొన్నారు.

## బీసీజీ టీకాపై వైద్య సిబ్బందికి శిక్షణ

**సూర్య రాజన్న సిరిసిల్ల**




రాజన్న జిల్లాలోని పెద్దలకు అనగా 18 సంవత్సరాలుపై బడిన వారికి బాసిల్ కాల్మెట్-గ్యురిన్ ( బీసీజీ) టీకా అందించేందుకు వైద్య సిబ్బందికి శిక్షణ అందించడం జరిగిందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎ సుమన్ మోహన్ రావు తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టర్ కాంప్లెక్స్ మీటింగ్ హాల్ లో టీబీజీ వ్యాక్సినేషన్ కార్యక్రమ నిర్వహణపై ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్య అధికారులకు, ఎంఎల్హెచ్పి లకు పర్యవేక్షణ అధికారులకు, ఆశ నోడల్ పర్సన్, టీబీ నోడల్ పర్సన్స్ కు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.ఎ.సుమన్ మోహన్ రావు మాట్లాడుతూ జిల్లాల్లోని పెద్దలకు ఉచితంగా బీసీజీ వ్యాక్సినేషన్ అందించేందుకు వీలుగా అవసరమైన కార్యాచరణ చురుకుగా సాగుతోందని, ఈ శిక్షణ తరువాత ప్రాథమిక ఆరోగ్య కేంద్రం స్థాయిలో శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తామని చెప్పారు. బీసీజీ వాక్సిన్ సార్వత్రిక వ్యాధి నిరోధక టీకాగా చిన్న పిల్లలకు ఇచ్చేదని, పెద్దవారికి అడల్ట్ డోస్ ఇస్తారని, ఈ వ్యాక్సిన్ పై అపోహలు పడొద్దని వివరించారు. ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలు, వెల్నెస్, వ్యాక్సినేషన్ కేంద్రాల్లో వాక్సిన్ ఇచ్చేలా ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఎవరెవరికి ఇవ్వాలనేది ఇంటింటి సర్వే ఆధారంగా గుర్తిస్తున్నామని అన్నారు. అనంతరం డబ్ల్యూహెచ్ కన్సల్టెంట్స్ డాక్టర్ విష్ణు, డాక్టర్ అతుల్ నజీమ్, స్టేట్ టి.బి కోఆర్డినేటర్ డాక్టర్ ఆదిత్య వైద్య సిబ్బంది ఇంటి ఇంటికి వెళ్లి సర్వే ద్వారా బీసీజీ వాక్సిన్ అర్హులను గుర్తించి, క్షయ వ్యాధి నివారణ లో ఈ వాక్సినేషన్ విజయవంతం పై అవగాహన కల్పించారు డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డా. డాక్టర్ నాయిమ్ జాన్,హెచ్ ఈ బాలయ్య, హెచ్ ఈ ఓ లింగం, డి పి హెచ్ ఎన్ ప్రభలత, ఏపీడమాలజిస్ట్ సోని మని , డిపిపిఎం బిగిందర్ లతోపాటు అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు పాల్గొన్నారు.

## భద్రతతో కూడిన బొగ్గు ఉత్పతిని సాధించాలి

**-ఆర్జీ-3 జిఎం నరేంద్ర సుధాకరరావు**

**సూర్య సెంటినరీ కాలనీ**



రామగుండం-3 ఏరియాలోని గనులకు సంబంధించి భద్రత ,బొగ్గు ఉత్పత్తి, బొగ్గు రవాణా పై ఆర్జీ-3 జీ.ఎం నరేంద్ర సుధాకర రావు సోమవారం జి.ఎం కార్యాలయం నందు సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో ఓసిపి -1, ఓసిపి -2 ఉపరితల గనుల ఉత్పత్తి, ఉత్పాదకత, రవాణా, ఓ.బీ(మట్టి వెలికితీత) లక్ష్యాల అంశాలపై చర్చించారు. ఆర్జీ -3 ఏరియా వివిధ విభాగాల పనితీరును విశ్లేషించారు. ఈ సందర్భంగా వివిధ గనుల అధికారులను ఉద్దేశించి జిఎం నరేంద్ర సుధాకర రావు మాట్లాడుతూ నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించుటకు, అలాగే నిర్దేశించిన బొగ్గు రవాణా చేయడానికి అనుగుణంగా తమ వంతు కృషి చేస్తూ, లక్ష్యాలను భద్రతతో సాధించాలని, అందుకు కావలసిన చర్యలను చేపట్టాలని అన్నారు. ఉత్పత్తి లక్ష్యాలను సాధించడానికి అందరము కలిసి కట్టుగా పనిచేసి నిర్దేశించిన లక్ష్యాలను భద్రత తో సాధించుకోవడానికి తగిన ప్రణాళికలను రూపొందించుకోవాలని అన్నారు. అలాగే ఉపరితల గనులలో వర్షాకాలం తీసుకోవాల్సిన జాగ్రత్తలను తూ చ తప్పక పాటించాలని, వర్షాకాలం ఉత్పత్తికి అంతరాయం కలగకుండా తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ పి.ఎలీషా, ఫైనాన్స్ ఏ.జీ.ఎం పి.శ్రీనివాసులు,ఎస్.వో.టు. జీ.ఎం.జీ.రఘుపతి, ప్రాజెక్టు అధికారులు ఎన్.రమేష్, కె.రాజేందర్,ఏరియా సేఫ్టీ ఆఫీసర్ సి.హెచ్.వెంకట రమణ, డీ.జీ.ఎం.ఐ.ఈ.డీ కే.చంద్ర శేఖర్, సివిల్ డీ.జీ.ఎం పద్మ రాజు,పర్సనల్ మేనేజర్ ఎం. రవీందర్ రెడ్డి, సి. హెచ్ పి డి జి ఎం కాశీ విశ్వేశ్వర రావు , ప్రాజెక్ట్ ఇంజనీర్ లు ఆర్.శ్రీనివాస్, ఎం.నాగరాజు, మేనేజర్లు ఉదయ్ హరిజన్, కే.వి.రామారావు, నాణ్యత అధికారి బీ.వి.సత్య నారాయణ, పర్చేజ్ అధికారి ఈ.నాగేశ్వర రావు, ఏరియా సెక్యూరిటీ అధికారి ఇ.లక్ష్మీనారాయణ లతోపాటు వివిధ విభాగాల అధిపతులు,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షులుగా వెంకటేశ్వర్లు

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం మామిడాలపల్లి గ్రామానికి చెందిన నల్లభీమా వెంకటేశ్వర్లు ను మున్నూరు కాపు మండల అధ్యక్షులుగా నియమించినట్లు తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం కన్వీనర్ చింతపండు మహేందర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఇంత పెద్ద పదవి బాధ్యతలు అప్పగించినందుకు రాష్ట్ర కన్వీనర్ చింతపండు మహేందర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఎల్లవేళలా అందుబాటులో ఉండి మున్నూరు కాపు సామాజికవర్గ అభివృద్ధికి పాటుపడుతానని, త్వరలోనే గ్రామస్థాయి కమిటీలను పూర్తి చేసి, మండల కమిటీ ని ఏర్పరిచి బలోపేతం కోసం కృషి చేస్తానని అన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తి చికిత్స పొందుతూ మృతి

**- మృతుని బంధువులు ప్రధాన రహదారిపై బైఠాయింపు..**

**- కుటుంబానికి న్యాయం చేయాలని రెండు గంటల పాటు ధర్నా**

**సూర్య గంభీరావుపేట**



రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తి మృతి చెందిన సంఘటన గంభీరావుపేట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు బంధువులు తెలిపిన వివరాల ప్రకారం గంభీరా వుపేట మండలం గోరంటాల గ్రామంలో గొల్లప ల్లి ఎల్లయ్య (56)అనే వ్యక్తి సైకిల్ పై రోడ్డు దాటుతుండగా అటు నుంచి వస్తున్న కారు ఢీకొనడంతో ఎల్లయ్యకు తీవ్ర గాయాలు అయ్యాయి. వెంటనే చికిత్స నిమిత్తం హైదరాబాదులోని నిమ్స్ ఆస్పత్రికి తరలించి చికిత్స చేస్తుండగానే మృతి చెందినట్లు మృతుని బంధువులు తెలిపారు. పోస్టుమార్టం నిర్వహించడంలో పోలీసులు నిర్లక్ష్యం వహించారని, మృతదేహాన్ని సైతం గ్రామానికి రాకుండా ఆపుతున్నారని మృతుని బంధువులు ఆరోపించారు. గోరంటాల గ్రామంలోని కామారెడ్డి- సిరిసిల్ల ప్రధాన రహదారిపై బైఠాయించి ఆందోళన వ్యక్తం చేశారు. మృతుని కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. మృతదేహం వచ్చేంతవరకు ధర్నా విరమించేది లేదని బంధువులు దాదాపు రెండు గంటల పాటు కూర్చున్నారు. రెండు గంటల పాటు ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం కలిగింది. ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచిపోయాయి. గంభీరావుపేట ఎస్సై రామ్మోహన్ సంఘటన స్థలానికి చేరుకొని మృతుడి బంధువులను ఎంత సముదాయించిన వినలేదు.సమాచారం తెలుసుకున్న ఎల్లారెడ్డిపేట సీఐ శ్రీనివాస్ గౌడ్ సంఘటన స్థలానికి చేరుకొని మృతుని బంధువులతో మాట్లాడి కుటుంబానికి న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో బంధువులు ఆందోళన విరమించారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

**సూర్య-పెద్దపల్లి రూరల్**



తమ స్నేహ బంధం ఎన్నడూ విడిపోవద్దంటు... ఇలాగే ప్రతి యేడు మనమంతా ఒక్కటిగా కలుసుకోవాలని కోరుకుంటూ చిన్ననాటి స్నేహితులు ఒక్కటిగా కలుసుకున్నారు. మండలంలోని దేవునిపల్లి గ్రామం లోని నృసింహ స్వామి ఆలయం వద్ద అందరు కలుసుకొని సంబరాలు జరుపుకున్నారు. పట్టణంలోని ఇండియా మిషన్ హై స్కూల్ 1994-95 బ్యాచ్ కు చెందిన సుమారు 30 మంది విద్యార్థులు కలలుసుకొని చిన్న నాటి తీపి గుర్తులు, ప్రస్తుతం చేస్తున్న ఉద్యోగాలు, వ్యాపారం తదితర అంశాలు చర్చించుకున్నారు. 30 ఏళ్ళు గడుస్తున్న ఇంకా చిన్నతనం పోనియ్యని డాన్స్ లతో ఆ ప్రాంతమంతా అదరగొట్టారు. హైదరాబాద్, కరీంనగర్ తో పాటు స్థానిక మిత్రులు కలుసుకోగా, ఇందులో పోలీస్ అధికారుల నుండి మొదలు కొని ఉపాధ్యాయులు, పోలీసులు, విద్యుత్, వ్యాపారం తదితర రంగాలలో స్థిర పడిన వారంత కలుసుకున్న వారిలో వున్నారు. వారి హెూదాలను పక్కన పెట్టి చిన్న పిల్లల మాదిరి చిందులు తొక్కారు. ఇక బానుడు సేవంటూ అస్తమించగా, వారు జరుపుకున్న ఆనందంతో తీపి గుర్తులను మననం చేసుకుంటూ ఇళ్ల బాట పట్టారు. ఈ సందడిలో సీఐ కాంపెల్లి శ్రీనివాస్, ఏసీబీ కానిస్టేబుల్ గంగా శివ ప్రసాద్, ఎల్ ఐ సి డిఓ మ్యాకల శ్రీనివాస్, ఎస్ బీ ఐ బ్యాంకు మేనేజర్ తాళ్ల శ్రీనివాస్, విద్యుత్ అధికారులు అనొక్, స్వామి, లెక్చరర్ లు పడాల శ్రీనివాస్, మేకల తిరుపతి, సంపత్ కుమార్, లక్ష్మణ్, అఖిల్ ఖాన్, అబ్రహం లింకన్, గుర్రాల కృష్ణ, తీగల రమేష్, శంకర్, పొన్నం శ్రీనివాస్, బుర్ర సతీష్, ఈర్ల సదానందం, రాజమల్లు, పులి శంకర్, అలీం, కుమార్, ముత్యాల కృష్ణ మూర్తితో పాటు పలువురు పాల్గొన్నారు.

# పోలీసు శాఖ మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన

-వీర్నపల్లి మండల కేంద్రంలో ప్రారంభించిన

## జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**సూర్య రాజన్న సిరిసిల్ల**



కమ్యూనిటి పోలీసింగ్ లో భాగంగా గ్రామీణ ప్రాంత ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ కావడానికి,జిల్లా కేంద్రానికి సుదూర ప్రాంతల్లో ఉండే ప్రజల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ వెల్లడించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండల కేంద్రంలో ఐఎంఏ సిరిసిల్ల, అశ్విని హాస్పిటల్ వారి సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని జిల్లా ఎస్పీ ముఖ్య అతిధిగా హజరై ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రానికి సుదూర ప్రాంతాల్లో ఉండే ప్రజల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని నిపుణులు అయిన డాక్టర్ల బృందం ఆధ్వర్యంలో కంటి, దంత, గైనకాలజిస్ట్, న్యూరో, జనరల్ ఫిజిషియన్ , జనరల్ సర్జన్ ,అర్థోపెడిక్, పిల్లల వైద్య నిపుణులు, ఊపిరితిత్తుల వైద్య నిపుణులతో మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. గ్రామీణ ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి అనంతరం చికిత్సలు అందించడం జరిగిందని,ఆరోగ్య పరీక్షల అనంతరం అవసరమైన వారికి మెరుగైన చికిత్స కోసం జిల్లా కేంద్రంలోని ఆసుపత్రులకు తరలించే ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు.వైద్య శిబిరానికి హాజరైన చుట్టుపక్కల గ్రామాల ప్రజలందరికీ భోజన, రవాణా వసతులు కల్పించడం జరిగిందని ఎస్పీ తెలిపారు.పోలీసులు ఉన్నది ప్రజా భద్రత కోసమే అనే నమ్మకం కలగడం కోరకు కమ్యూనిటీ పోలిసింగ్ లో భాగంగా వివిధ కార్యక్రమాలు చేయడం జరుగుతుందని,అందులో భాగంగా గతంలో వీర్నపల్లి మండల పరిధిలోని వివిధ గ్రామాల యువతకు స్పోర్ట్స్ కిట్స్ అందజేయడం జరిగిందని ఈ సందర్భంగా ఎస్పీ వివరించారు.గతంతో పోల్చుకుంటే ప్రస్తుతం ఎన్నో సౌకర్యాలు మెరుగు పడ్డాయని తల్లిదండ్రులు అందరూ తమ పిల్లలను చక్కగా చదివించుకుని ప్రభుత్వం ప్రవేశపెట్టిన సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.యువత చెడు మార్గాల వైపు మరలకుండా చూసుకునే బాధ్యత తల్లిదండ్రుల మీద ఉందని , గంజాయికి అలవాటు పడిన వారి వివరాలు అందజేస్తే వారికి నిపుణులు అయిన వైద్య నిపుణుల చేత కౌన్సెలింగ్ ఏర్పాటు చేస్తామని తెలిపారు.

పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి సహకరించి, పెద్ద సంఖ్యలో పాల్గొన్న ప్రజలను జిల్లా ఎస్పీ అభినందించారు.ఉచిత మెగా వైద్య శిబిరానికి పిలువగానే సిరిసిల్ల , ఎల్లారెడ్డిపేట్ నుండి వచ్చిన వైద్య బృందానికి జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సి.ఐ శ్రీనివాస్ గౌడ్, ఎస్.ఐ రమేష్ ,డాక్టర్లు సత్యనారాయణ, అభినయ్, సునీల్ కుమార్ ఆర్థోపెడిక్, రవి కిరణ్ జరల్ సర్జన్, అవని గైనకలజిస్ట్, అమిత జనరల్ ఫిజిసియన్ , ఓబులేసు పిల్లల వైద్య నిపుణులు, గోపి కృష్ణ దంత వైద్య నిపుణులు, అజిత్ కుమార్ ఊపిరితిత్తుల వైద్య నిపుణులు, కార్తిక్ కంటి వైద్య నిపుణులు, సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ రాజకీయాల్లోకి వెళ్లడం కేసీఆర్ చేసిన తప్పు

– ఏఐసీసీ సెక్రటరీ వి.హనుమంతరావు

**సూర్య రాజన్న సిరిసిల్ల**



జాతీయ రాజకీయాల్లోకి వెళ్లడం ద్వారా కేసిఆర్ తప్పు చేశాడని అందుకే తెలంగాణ ప్రజలు ఆయనను గద్దే దించారని కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ సెక్రెటరీ వి హనుమంతరావు వ్యాఖ్యానించారు.సోమవారం సిరిసిల్లలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన హాట్ కామెంట్స్ చేశారు.తెలంగాణ ఉద్యమంలో 1200 మంది బలిదానాలు చేసుకుంటే, వారి ఆకాంక్ష మేరకు ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చి, సోనియా గాంధీ ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారని గుర్తు చేశారు.మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జాతీయ రాజకీయాల్లోకి వెళ్లి తప్పు చేశారని, రాష్ట్ర రైతుల నోట్లో మట్టి కొట్టి, ఇతర రాష్ట్రాల రైతులకు నష్టపరిహారం చెల్లించాడని మండిపడ్డారు.నరేంద్ర మోడీ 10 ఏళ్ల పాలనలో ఏ ఒక్క హామీని కూడా నెరవేర్చ లేదన్నారు. స్వామి వివేకానంద అన్ని మతాలను సమానంగా చూసేవారని, మోడీ మతం పేరు మీద ధ్యానం చేశారని ఎద్దేవా చేశారు. మీడియా మొత్తం మోడీ భజన చేస్తుందని, ఎగ్జిట్ పోల్స్ మొత్తం ఎన్డిఏ ప్రభుత్వానికి అనుకూలంగా ఇచ్చాయని, వాటిని తాము నమ్మే స్థితిలో లేమని స్పష్టం చేశారు. మోడీ ప్రభుత్వం వస్తే అగ్రకుల నాయకులకు పదవులు కట్టబెడతాడని, కుల గణన జరిపి, జనాభా ప్రాతిపదికన బీసీలకు కేంద్ర మంత్రి పదవి ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమావేశంలో పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్, జిల్లా నాయకులు సంగీతం శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు నాగుల సత్యనారాయణ గౌడ్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఆకునూరి బాలరాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దేవరాజు, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాముని వనిత, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన సివిల్స్ ర్యాంకర్ సాయి కిరణ్

**సూర్య బోయినపల్లి/రామడుగు**



కరీంనగర్ జిల్లా రామడుగు మండలం వెలిచాల గ్రామానికి చెందిన నందాల సాయి కిరణ్ యూ పీఎస్సీ విడుదల చేసిన సివిల్స్ ఫలితాల్లో ఆల్ ఇండియా 27వ ర్యాంకు సాధించారు.సోమవారం చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని హైదరాబాదులోని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. సాయికిరణ్ సీఎం రేవంత్ రెడ్డి శాలువాతో సన్మానించి అభినందించారు. భవిష్యత్తులో ప్రజలకు ఉత్తమ సేవలు అందించాలని సూచించారు.

## విత్తన దుకాణాలు విస్తృత తనిఖీలు

**సూర్య బోయినపల్లి**



బోయినిపల్లి మండలం లోని ,కొదురుపాక, స్తంబంపల్లి విత్తన దుఖనాల్లో మండల వ్యవసాయ అధికారి ప్రణీత తో కలిసి, ఏడిఏ భాస్కర్ ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ఇందులో భాగంగా ప్రత్తి విత్తనాల కి సంబంధించి స్టాక్ రిజిస్టర్ లు, బిల్ బుక్కులు, అమ్మకాల రిజిస్టర్ లు , దుకాణాలలో ఉన్న నిల్వలను తనిఖీ నిర్వహించగా ఓం సాయి సీడ్స్, కొదురుపాక లో 1368 ప్రత్తి పాకెట్స్ ఉండగా 96 ప్యాకెట్స్ రైతులకు అమ్మడం జరిగింది, భీమేశ్వర సీడ్స్, స్తంబంపల్లి గ్రామంలో 4290 ప్రత్తి ప్యాకెట్లకు గాను 617 పాకెట్స్ రైతులకు విక్రయించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ లు రవళి, సాహితీ లు ఉన్నారు.

## భాజపాలో చేరిన బీఆర్ఎస్ యూత్ సెల్ నాయకులు

**సూర్య, వేములవాడ**



రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ రూరల్ మండల భాజపా అధ్యక్షులు జక్కుల తిరుపతి అధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ సమక్షంలో వేములవాడ రూరల్ మండలం వట్టెంల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ యూత్ నాయకులు మంద శేఖర్ గౌడ్ భారతీయ జనతా పార్టీలో చేరారు. వీరికి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కుమార్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. భాజపా చేరిన వారిలో బుర్ర శ్రీనివాస్,ముష్కం ప్రశాంత్, మంద క్రాంతి, మ్యాకల శ్రీనివాస్,రంగు హరీష్,చిలుక రామకృష్ణ,మంద పవన్, నాగేల్లి సాయికృష్ణ,మంద ప్రణయ్,అరవింద్, అరుణ్, తదితరులు భాజపాలోకి చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో రూరల్ మండల ఎంపీపీ బండ మల్లేష్ యాదవ్, గోపు బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి మనోహర్ రెడ్డి పరామర్శ

**సూర్య, వేములవాడ**



రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ పట్టణంలోని సుభాష్ నగర్ కు చెందిన చింతల్ తాడెం మైసయ్య ఇటీవల మరణించగా, సోమవారం వారి కుటుంబ సభ్యులను బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వారి వెంట నాయకులు కూరగాయల శేఖర్,వేణు, గుడిసె దేవరాజు,విజయ్ యాదవ్,జింక లక్ష్మణ్, తదితరులు ఉన్నారు.

## రక్తసంబంధం కంటే వర్గ సంబంధమే గొప్పదని భావించేవాడే నిజమైన కమ్యూనిస్టు వాది

– చాడ వెంకటరెడ్డి

**సూర్య సిరిసిల్ల టౌన్ 04**



రక్తసంబంధం కంటే వర్గ సంబంధమే ముఖ్యమని భావించేవాడే నిజమైన కమ్యూనిస్టు వాది అని అలాంటి కోవకు చెందిన వారే సామల మల్లేశం అని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి అన్నారు.సిరిసిల్ల లహరి బంకేట్ హాల్లో 40 ఏళ్ల పాటు ప్రజా ఉద్యమంలో అలుపెరుగని పోరాటం చేసిన కామ్రేడ్ సామల మల్లేశం సంతాప సభ నిర్వహించారు.ఈ సంతాప సభలో వివిధ ప్రాంతాల నుండి హాజరైన నాయకులు సామల మల్లేశం చిత్రపటానికి పూలమాలలు సమర్పించి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా చాడా వెంకటరెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం లో సామల మల్లేశం ఎప్పుడు ముందుండేవాడని కొనియాడారు.కార్మికుల హక్కుల కోసం తన చివరి శ్వాస వరకు పోరాడిన మహోన్నతమైన వ్యక్తి అన్నారు.ప్రతి కార్మికునికి శ్రమకు తగ్గ ఫలితం రావాలని అహర్నిశలు శ్రమించిన వ్యక్తి అని,ఇక్కడి బీడీ పరిశ్రమ,పవర్ లూమ్ పరిశ్రమ ఎదుర్కొంటున్న ఆటుపోట్లపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ కార్మికులను కాపాడుకున్న ఘనత సామల మల్లేశం దేనన్నారు. ఒకప్పుడు కార్మికుల ఆత్మహత్యలపై రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు పెద్ద ఎత్తున సామల మల్లేశం ధర్నాలు చేపట్టారని గుర్తు చేశారు.

## హెూరెత్తుతున్న అర్బన్ బ్యాంక్ ప్రచారాలు

**సూర్య సిరిసిల్ల టౌన్**



అర్బన్ బ్యాంక్ డివిజన్ నెంబర్ 4లో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి అడ్డగట్ల మురళి,డివిజన్ నెంబర్ రెండులో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి భోగ శంకర్,డివిజన్ నెంబర్ 5లో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి పాటి కుమార్,డివిజన్ నెంబర్ 9లో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ఎనగందుల శంకర్ లతో కలిసి ఓటర్లను కలుస్తూ ప్రచారం నిర్వహిస్తున్నారు.ఈ ప్రచారంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గూడూరు ప్రవీణ్,సిరిసిల్ల శాఖ అధ్యక్షులు జిందం చక్రపాణి,ఉపాధ్యక్షులు ఎండి సత్తార్,కౌన్సిలర్ సభ్యులు,కో ఆప్షన్ సభ్యులు,బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కౌంటింగ్ కు అంతా రెడీ..

- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆధ్వర్యంలో పకడ్బందీ ఏర్పాట్లు
- 4వ తేదీ ఉదయం 8 గంటల నుంచి కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభం..
- మొదట పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు..
- 8:30 గంటల నుంచి ఈవీఎంల ఓట్ల లెక్కింపు..
- కౌంటింగ్ సిబ్బంది రాండమైజేషన్ పూర్తి..
- సీపీ అభిషేక్ మోహంతి ఆధ్వర్యంలో పటిష్టం భద్రత
- కౌంటింగ్ ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్, అబ్జర్వర్లు



**06 సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ఈనెల 4వ తేదీ మంగళవారం ఉదయం 8 గంటల నుంచి ఓట్ల లెక్కింపునకు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సారథ్యంలో యంత్రాంగం సర్వం సిద్ధం చేశారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేపట్టారు. ఈ నెల 13వ తేదీన పార్లమెంటు ఎన్నికల పోలింగ్ జరిగింది. మొత్తం 28 మంది అభ్యర్థులు పోటీ చేశారు. పార్లమెంట్ పరిధిలో మొత్తం 17,97,150 మంది ఓటర్లు ఉండగా, 13,03,690 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ శాతం 72.54 నమోదయింది. వయోవృద్ధులు దివ్యాంగులు 1625 మంది ఉండగా, హెూమ్ ఓటింగ్ ద్వారా 1560 మంది ఓటు హక్కు వినియోగిం చుకున్నారు. పోలింగ్ సిబ్బంది 10, 200 మంది ఉండగా 8,811 మంది, సర్వీస్ ఓటర్స్ 1018 మంది ఉండగా, 476 మంది ఓటు హక్కు సద్వినియోగం చేసుకున్నారు. పోలింగ్ పూర్తయిన తర్వాత 7 అసెంబ్లీ నియోజకవర్గాలకు చెందిన ఈవీఎంలను కరీంనగర్ లోని ఎస్ఆర్ఆర్ డిగ్రీ కాలేజీలో స్ట్రాంగ్ రూముల్లో భద్రపరిచారు. ఈ మేరకు ఎస్ఆర్ఆర్ కాలేజీలో ఓట్ల లెక్కింపునకు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సారథ్యంలో అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి చేశారు. ఎన్నికల కమిషన్ సూచించిన నిబంధనల మేరకు సర్వం సిద్ధం చేశారు. ఏడు అసెంబ్లీ నియోజక వర్గాలకు వేరువేరుగా ఓట్ల లెక్కింపును నిర్వహించ నున్నారు. కరీంనగర్ అసెంబ్లీ నియో జకవర్గంలో 395 పోలింగ్ స్టేషన్లకు సంబం ధించి 18 టేబుల్స్ 22 రౌండ్లు, చొప్పదండి లోని 327 పోలింగ్ స్టేషన్లకు సంబంధించి 14 టేబుల్స్, 24 రౌండ్లు, వేములవాడ లోని 260 పోలింగ్ స్టేషన్లకు సంబంధించి 14 టేబుల్స్ 19 రౌండ్స్ వారీగా ఓట్లను లెక్కించనున్నారు. సిరిసిల్ల 287 పోలింగ్ స్టేషన్లకు సంబంధించి 14 టేబుల్స్ 21 రౌండ్స్, మానకొండూర్ 316 పోలింగ్ స్టేషన్లకు సంబంధించి 14 టేబుల్స్ 23 రౌండ్స్, హుజు రాబాద్ 305 పోలింగ్ స్టేషన్లకు సంబ ంధించి 14 టేబుల్స్ 22 రౌండ్స్, హుస్నాబాద్ 304 పోలింగ్ స్టేషన్లకు సంబంధించి 14 టేబుల్స్ 22 రౌండ్ల వారీగా ఓట్ల లెక్కింపు నిర్వహించనున్నారు. ఆయా నియోజకవర్గాలకు సంబంధించి ఓట్ల లెక్కిం పునకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. కౌంటింగ్ కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపునకు ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు. ఆయా పార్టీల అభ్యర్థులు, ఏజెంట్ల కోసం సీట్లు కేటాయించారు. లైట్లు, ఫ్యాన్లు ఏర్పాటు చేశారు. విద్యుత్తు నిరంత రయంగా ఉండేలా చర్యలు అధికారులు తీసుకుంటున్నారు. కౌంటింగ్ కోసం సిబ్బందిని నియోజకవర్గంలో వారీగా సైతం అలాట్ చేశారు. దీనికోసం సెకండ్ రాండనైజేషన్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ పమేలా ఆధ్వర్యంలో నిర్వహించారు. కౌంటింగ్ సూపర్వైజర్స్ 124 మంది, కౌంటింగ్ అసిస్టెంట్లు 124, మైక్రోఅబ్సర్వర్లు 124 మందిని కేటాయించారు. పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపునకు కౌంటింగ్ సూపర్వైజర్స్ 21, కౌంటింగ్ అసిస్టెంట్లు 35, మైక్రో అబ్జర్వర్లు 14 మందిని అలాట్ చేశారు. మంగళవారం ఉదయం 6 గంటలకు వీరిని టేబుల్స్ వారీగా కేటాయించనున్నారు. వీరందరికీ ఇప్పటికే ఓట్ల లెక్కింపుపై శిక్షణ ఇచ్చారు. మంగళవారం ఉదయం 8 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ప్రారంభం కానుంది. మొదట పోస్టల్ బ్యాలెట్ ఓట్లను లెక్కించనున్నారు. ఎనిమిదిన్నర గంటల నుంచి ఈవీఎంల ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారం భం కానుంది. ఎన్నికల ఫలితాలను రౌండ్ల వారీగా ప్రకటించనున్నారు. ఈ మేరకు ఎప్పటికప్పుడు ఫలితాలను ఎన్నికల కమిషన్ వెబ్సైట్ తో పాటు ఎంకోర్ సాఫ్ట్వేర్ లో నమోదు చేయ నున్నారు. కరీంనగర్ సీపీ అభిషేక్ మోహంతి ఆధ్వర్యంలో పటిష్టమైన భద్రత ఏర్పా టు చేశారు. కౌంటింగ్ సందర్భంగా ఏలాం టి అవాంఛనీయ ఘటనలు జరగకుండా మంగళవారం 144 సెక్షన్ అమలు చేయ నున్నారు. ఉదయం 6 గంటల నుంచి కౌంటింగ్ ముగిసే వరకు ఎస్ఆర్ఆర్ డిగ్రీ కాలేజీ ఎదుట ఉన్న రోడ్డుపై రాకపోకలకు అనుమతి లేదు. ఈ మేరకు పోలీసులు ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు. రాజకీయ పార్టీలకు చెందిన ఏజెంట్లకు గుర్తింపు కార్డులను అందిస్తున్నారు. గుర్తింపు కార్డులు లేని ఏజెంట్లు, సిబ్బందిని అనుమతించేది లేదని అధికారులు సూచించారు. సోమవారం ఎస్ ఆర్ ఆర్ డిగ్రీ కళాశాలలో కౌంటింగ్ సంబం ధించిన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ పమేలా సాధారణ ఎన్నికల పరిశీలకులు అమిత్ కటారియా, కౌంటింగ్ పరిశీలకురాలు జీ నజ్మాతో కలిసి పరిశీలించారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్త కుండా పక్కాగా ఏర్పాట్లు చేపట్టాలని అధికా రులకు దిశా నిర్దేశం చేశారు. మొత్తానికి ప్రశాంతంగా కౌంటింగ్ ప్రక్రియను పూర్తి చేసేందుకు జిల్లా యంత్రాంగం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నది.

# కౌంటింగ్ నిర్వహణకు సర్వం సిద్ధం.....

-మంథని జేఎన్టీయూ కళాశాలలో పెద్దపల్లి, మంథని, రామగుండం, ధర్మపురి అసెంబ్లీ సెగ్మెంట్ ల కౌంటింగ్
-ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ కౌంటింగ్ హాల్ లో 14 కౌంటింగ్ టేబుల్స్ ఏర్పాటు
-పెద్దపల్లి, మంథని అసెంబ్లీ సెగ్మెంట్ లలో 21 రౌండ్లు, రామగుండం, ధర్మపురి అసెంబ్లీ సెగ్మెంట్ లలో 19 రౌండ్ల కౌంటింగ్
-ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ కౌంటింగ్ నిర్వహణకు 81 మంది సిబ్బంది ఏర్పాటు
-పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ కు 26 టేబుల్ లతో 154 మంది సిబ్బందితో ప్రత్యేక హల్ ఏర్పాటు
-రామగిరిలోని జేఎన్టీయూ మంథని ఇంజనీరింగ్ కళాశాలలో కౌంటింగ్ కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్
-పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



**సూర్య, సెంటినరీ కాలనీ 03 :**

లోక్ సభ ఎన్నికల కౌంటింగ్ పకడ్బందీగా నిర్వహి ంచేందుకు కౌంటింగ్ కేంద్రంలో అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి సిద్ధంగా ఉన్నామని పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. సోమ వారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ రామగిరి మండలంలోని జేఎన్టీయూ మంథని ఇంజ నీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాన్ని ఎన్నికల సాధారణ పరిశీలకులు రావీష్ గుప్తా, అదనపు కలెక్టర్ లు జే.అరుణశ్రీ, జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ తో కలిసి పరిశీలించారు. జేఎన్టీ యూ మంథని ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటుచేసిన పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ హాల్, మం థని, పెద్దపల్లి రామగుండం, ధర్మపురి అసెంబ్లీ సెగ్మెంట్లకు సంబంధించిన కౌంటింగ్ హాళ్లను కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, రామగిరిలోని జేఎన్టీయూ మంథని కళాశాలలో పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో ఉన్న పెద్దపల్లి, మంథని, రామగుండం, ధర్మపురి అసెంబ్లీ సెగ్మెం ట్ ల ఈవిఎం యంత్రాల కౌంటింగ్, 7 అసెంబ్లీ సెగ్మెంట్లోని పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ భారత ఎన్నికల కమిషన్ నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం జూన్ 4న పకడ్బందీగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని కలెక్టర్ తెలిపారు. ప్రతి అసెంబ్లీ సెగ్మె ంట్ కౌంటింగ్ కోసం ప్రత్యేక కౌంటింగ్ హాల్ ఏర్పాటు చేశామని, ప్రతి కౌంటింగ్ హాల్ లో 14 కౌంటింగ్ టేబుల్స్, కౌంటింగ్ విధులు నిర్వహ ణకు ప్రతి కౌంటింగ్ హాల్ వద్ద 81 మంది సిబ్బందిని ఏర్పాటు చేశామని కలెక్టర్ తెలిపారు. ప్రతి కౌంటింగ్ టేబుల్ వద్ద ఒక కౌంటింగ్ సూపర్వైజర్, ఒక కౌంటింగ్ అసిస్టెంట్, ఒక మైక్రో అబ్జర్వర్, ఒక గ్రూప్ డీ ఉద్యోగి సిబ్బంది బృందంగా ఏర్పాటు చేశామని, ప్రతి కౌంటింగ్ హాల్ వద్ద అవసరానికి మించి అదనపు బృందాలను సిద్ధంగా ఉంచి, కౌంటింగ్ సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించామని కలెక్టర్ పేర్కొన్నారు. పెద్దపల్లి, మంథని అసెంబ్లీ సెగ్మెంట్ లలో 21 రౌండ్ల కౌంటింగ్, ధర్మపురి, రామగుండం అసెంబ్లీ సెగ్మెంట్ లలో 19 రౌండ్ల కౌంటింగ్ నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. జూన 4న ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రారంభమవుతుందని అన్నారు. పెద్దపల్లి పార్లమెంటు పరిధిలో ఉన్న 7 అసెంబ్లీ సెగ్మెంట్ లకు సంబంధించి పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు కోసం మంథని జేఎన్టీయూ కళాశాలలో ప్రత్యేక కౌంటింగ్ హాల్ లో 26 టేబుల్ లతో 154 సిబ్బందితో ప్రత్యేకంగా ఏర్పాటు చేశామని అన్నారు. ఈటిబిపిఎస్ ఓట్ల లెక్కింపు కోసం 10 స్కానింగ్ టేబుల్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎన్నికల ఫలితాలను ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేసేందుకు అవసరమైన సిబ్బందిని నియమించామని అన్నారు. ఎన్నికల ఫలితాలు ప్రకటించేందుకు భారత ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం కౌంటింగ్ సెంటర్ వద్ద మీడియా సెంటర్ ను చేయడం జరిగిందని అన్నారు. కౌంటింగ్ కేంద్రం వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామని, ప్రశాంతంగా కౌంటింగ్ నిర్వహించేలా పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేసి కౌంటింగ్ కు సిద్ధంగా ఉన్నామని జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లా కలెక్టర్ వెంట సహాయ రిటర్నింగ్ అధికారులు బి గంగయ్య, వి. హనుమ నాయక్, తహసిల్దార్ లు బోర్కర్ రామచంద్ర రావు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# రాజన్న సన్నిధిలో భక్తుల రద్దీ

**సూర్య, వేములవాడ**

రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామివారి ఆలయంలో సోమవారం స్వామివారికి ఇష్టమైన రోజు కావడంతో ఆలయంతో పాటు పరిసర ప్రాంతాలు భక్తులతో కిటకిటలాడాయి. అర్చక స్వాములు వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు రావడంతో గంటల తరబడి క్యూలైన్లో భక్తులు వేచియుండి స్వామివారిని దర్శించుకున్నారు. ధర్మ దర్శనంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆలయ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు.

# కొండగట్టు అంజన్న ఆదాయం 1.51 లక్షలు

**సూర్య మల్యాల**



ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు పెద్ద హనుమాన్ ఉత్సవాల వేడుకలు సందర్భంగా వివిధ టిక్కెట్లు ద్వారా ఆదాయం రూ..1కోటి 51 లక్షల38వేల 490 వచ్చినట్టు ఈవో చంద్రశేఖర్ తెలిపారు దీక్ష విరమణ 31.9.700 శ్రీ ఘదర్శనం 21.77.500 కేశఖండనయు9.76.150 లడ్డు ప్రసాదం 76.42.000 పులిహెూర ప్రసాదం 12.33.140 టిక్కెట్లు ద్వారా గత సంవత్సరం ఆదాయం కన్నఈ సంవత్సరం ఆదాయం రూ.. 20 లక్షల 64 వేల 965 ఎక్కువ వచ్చినట్టుఈవో తెలిపారు

# తెలంగాణ ప్రజల కోసం మరో ఉద్యమానికి సిద్ధంగా ఉండాలి

**- ఎమ్మెల్యే గంగుల కమలాకర్**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

తెలంగాణ ప్రజల కోసం మరో ఉద్యమానికి సిద్ధంగా ఉండాలని తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా తీగల గుట్ట పల్లిలోని తెలంగాణ భవన్ నందు జాతీయ జెండాను బీ ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జీ వి రామకృష్ణ ,కరీంనగర్ శాసనసభ్యులు గంగుల కమలాకర్ ఆవిష్కరించినారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ ంలో పాల్గొని గొప్ప అవకాశం మనందరికి లభించింది. స్వాతం త్రోద్యమం తర్వాత జరిగిన గొప్ప ఉద్యమం తెలంగాణ ఉద్యమమే కేసీఆర్ చచ్చుడో..తెలంగాణ వచ్చుడో అని నినదించింది మన కరీంనగర్ నుండే...తెలంగాణ ను తెచ్చిన కేసీఆర్ పేరు చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు. తెలంగాణలో నేడు అన్నదాతలు అల్లాడుతున్నారు..రైతులు విత్తనాలు ఎరువులు లేక ఆందోళన చెందుతున్నారు..మంత్రులు ఎవరు ఏం మాట్లాడుతున్నారో వాళ్ళది వాళ్ళకే తెలియట్లేదు..వ్యవస్థ అదుపు తప్పింది. మంత్రులను నియంత్రిస్తే ఎప్పుడు ఎక్కడ అసమ్మతి తెస్తారో అని ముఖ్యమంత్రి భయభ్రాంతులకు గురవుతున్నాడు అని అన్నారు. ప్రజలకు ప్రభుత్వంపై నమ్మకం పోయింది ప్రజలను కాపాడుకోవాల్సిన బాధ్యత మన మీదే ఉంది. ఆరు నెలల కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం ఆగమైంది నీళ్లు లేవు కరెంట్ లేవు...భూమి ఉన్నత కాలం బీఆర్ఎస్ పార్టీ ఉంటుంది కొందరు నాయకులు తమ స్వార్థం కోసం వస్తుంటారు పోతుంటారు కానీ పార్టీ శాశ్వతంగా ఉండిపోతుంది ఎవరూ ఖతం చేయలేరనీ అన్నారు.త్వరలోనే పార్టీ కార్యాలయం పునరుద్ధరించి అన్ని కమిటీలు వేయడం జరుగు తుంది..పార్టీ మారిన వారిని ప్రజలు తిరస్కరిస్తారు వాళ్ల స్థానంలో కొత్తవారిని తయారు చేస్తాం ..త్వరలోనే బిఆర్ఎస్ పార్టీకి మంచి రోజులు రానున్నాయని అన్నారు.ప్రతి ఒక్కరు స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండండి మీకు అండగా మేముంటాం.సమిష్టిగా ఉందాం సమిష్టిగా కృషి చేద్దాం అని అన్నారు. ఈ కార్యక్రమం లో నగర మేయర్ యాదగిరి సునీల్ రావు, జిల్లా పరిషత్ చైర్మన్ కనమల్ల విజయ,నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్, మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్ రావు, కొత్తపల్లి మున్సిపల్ చైర్మన్ రుద్ర రాజు, కరీంనగర్ రూరల్ ఎంపీపీ లక్ష్మయ్య,పెండ్యాల శ్యామ్ సుందర్ రెడ్డి,మాజీ గ్రంధాలయ చైర్మన్ లు పొన్నం అనిల్, ఏనుగు రవీందర్ రెడ్డి, సుంకి శాల సంపత్ రావు,కొమ్ము భూమయ్య తాటి ప్రభావతి,కర్రె పావని, గంటల రేణుక, రుద్ర రాధ, మునిరాజ్ పాల్గొన్నారు.



# కౌంటింగ్ విధులు పకడ్బందీగా నిర్వహించాలి

-కౌంటింగ్ సిబ్బంది తప్పనిసరిగా గుర్తింపు కార్డులను తమ వెంట తీసుకుని రావాలి
-కౌంటింగ్ హాల్స్ లోపలికి సెల్ ఫోన్ అనుమతి లేదు
-ప్రతి కంట్రోల్ యూనిట్ నందు మొత్తం ఓట్ల వివరాలు ఫారం-17 సి పార్ట్-1తో సరి చూసుకోవాలి
-ఈవిఎం కౌంటింగ్ వివరాలను కౌంటింగ్ సూపర్వైజర్, మైక్రో అబ్జర్వర్లు వేర్వేరుగా నమోదు చేసుకోవాలి
-కౌంటింగ్ నిర్వహణపై సంబంధిత అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమం
-కలెక్టర్, పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్



**సూర్య, సెంటినరీ కాలనీ**

పార్లమెంట్ ఎన్నికల కౌంటింగ్ విధులను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్, పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం కలెక్టర్, పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ రామగిరి మండలం సెంటినరీ కాలనీలోని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో పార్లమెంట్ ఎన్నికల కౌంటింగ్ నిర్వహణపై సంబంధిత కౌంటింగ్ అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఎన్నికల సాధారణ పరిశీలకులు రావీష్ గుప్తా, అదనపు కలెక్టర్లు జే.అరుణ శ్రీ, జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్, దివాకర్ లతో కలిసి పాల్గొన్నారు. కలెక్టర్, పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ర్యాండమైజేషన్ చేపట్టి అసెంబ్లీ సెగ్మెంట్ వారీగా కౌంటింగ్ సిబ్బందిని కేటాయించామని, కౌంటింగ్ రోజు ఉదయం 5.00 గంటలకు టేబుల్ వారీగా కౌంటింగ్ సిబ్బంది కేటాయింపు చేస్తామని అన్నారు. కౌంటింగ్ సిబ్బంది ఉదయం 5 గంటల వరకు తప్పనిసరిగా కౌంటింగ్ కేంద్రానికి చేరుకోవాలని, సిబ్బంది తప్పనిసరిగా తమ గుర్తింపు కార్డులు తీసుకుని రావాలని, కౌంటింగ్ హాల్ లోపలికి సెల్ ఫోన్ అనుమతి ఉండదని, ఈ విషయాన్ని సిబ్బంది గమనించాలని కలెక్టర్ సూచించారు. జూన్-04న ఉదయం 8.00 గంటలకు జేఎన్టీయూ కళాశాల నందు పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలోని పెద్దపల్లి, మంథని, రామగుండం , ధర్మపురి అసెంబ్లీ సెగ్మెంట్ లకు సంబంధించిన ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుందని అన్నారు. ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ కౌంటింగ్ హాల్ లో 14 టేబుల్స్ ఉంటాయని, వీటి వివరాలను కంప్యూటర్ లో నమోదు చేసేందుకు నలుగురు ఆపరేటర్లను కంప్యూటర్ లతో ప్రత్యేకంగా నియమించామని, వీరి మధ్య మెరుగైన సమన్వయం కోసం కలర్ డ్రెస్ కోడ్ ఏర్పాటు చేశామని అన్నారు. కౌంటింగ్ హాల్ లో కంప్యూటర్ సి1 పరిధిలో టేబుల్ సంఖ్య 1,2,3,4 సిబ్బంది రెడ్ షర్ట్ లు ధరిస్తారని, కంప్యూటర్ సి2 పరిధిలో టేబుల్ సంఖ్య 5,6,7 సిబ్బంది గ్రీన్ షర్ట్ లు ధరిస్తారని, కంప్యూటర్ సి3 పరిధిలో టేబుల్ సంఖ్య 8,9,10,11 సిబ్బంది బ్లూ షర్ట్ లు ధరిస్తారని, కంప్యూటర్ సి4 పరిధిలో టేబుల్ సంఖ్య 12,13,14 సిబ్బంది యెల్లో షర్ట్ లు ధరిస్తారని కలెక్టర్ తెలిపారు. కౌంటింగ్ నాడు ఉదయం 7-30 గంటలకు ఎన్నికల పరిశీలకులు, రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో స్ట్రాంగ్ రూమ్ ఓపెన్ చేయడం జరుగుతుందని, ప్రతి కౌంటింగ్ హాల్ లోకి టేబుల్ వద్ద కంట్రోల్ యూనిట్లను తీసుకొని వస్తారని, కౌంటింగ్ సిబ్బంది తమకు కేటాయించిన కంట్రోల్ యూనిట్ వచ్చిందా లేదా ముందుగా పరిశీలించి, అనంతరం కంట్రోల్ యూనిట్ సీల్ పరిశీలించాలని తెలిపారు. ప్రతి కౌంటింగ్ టేబుల్ వద్ద అవసరమైన మేర అదనంగా బ్యాటరీలు ఏర్పాటు చేశామని, కంట్రోల్ యూనిట్ ఆన్ కాని పక్షంలో బ్యాటరీ చేంజ్ చేయాలని, ఒకవేళ కంట్రోల్ యూనిట్ ఇన్ వాలిడ్ అని వచ్చినా, కంట్రోల్ యూనిట్లలో మొత్తం ఓట్లు, ఫారం 17 సి పార్ట్ 1 తో సరిపోకపోతే వెంటనే సదరు కంట్రోల్ యూనిట్లను సహాయ రిటర్నింగ్ అధికారి దృష్టికి తీసుకొని రావాలని అన్నారు. కంట్రోల్ యూనిట్ లో నమోదైన మొత్తం ఓట్లు, ఫారం 17 సి పార్ట్ 1 తో సరిపోయిన నేపథ్యంలో రిజల్ట్ బటన్ నొక్కి కౌంటింగ్ ఏజెంట్లకు ఫలితాలు చూపిస్తూ, కౌంటింగ్ సూపర్ వైజర్లు సదరు వివరాలను ఫారం 17సి పార్ట్ 2 నందు కార్బన్ కాపీతో నమోదు చేయాలని, మొత్తం 42 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారని, అధికారులు ఓపికతో వివరాలు సరిగ్గా నమోదు చేయాలని, అనంతరం కౌంటింగ్ ఏజెంట్ల సంతకాలు తీసుకుని సదరు కాపీలను సహాయ రిటర్నింగ్ అధికారికి సమర్పించాలని కలెక్టర్ సూచించారు. కౌంటింగ్ ప్రక్రియ జరిగే సమయంలో కౌంటింగ్ ఏజెంట్లపై నిఘా పెట్టాలని, ఎవరైనా కౌంటింగ్ ఏజెంట్లు నిబంధనలు పాటించకుండా ఇబ్బంది పెట్టినా, కౌంటింగ్ ప్రక్రియ ఫోన్ లో రికార్డు చేస్తున్నా వెంటనే సహాయ రిటర్నింగ్ అధికారికి సమాచారం అందించాలని, కౌంటింగ్ హాల్ లో ఎవరికి సెల్ ఫోన్ అనుమతి ఉండదని కలెక్టర్ మరోసారి స్పష్టం చేశారు. అసెంబ్లీ సెగ్మెంట్ సంబంధించి అన్ని రౌండ్ల కౌంటింగ్ ముగిసిన తర్వాత సహాయ రిటర్నింగ్ అధికారి అనుమతితో మొదటి టేబుల్ సిబ్బంది మినహా మిగిలిన సిబ్బంది వెళ్ళవచ్చని, లాటరీ ద్వారా ఎంపిక చేయబడిన 5 ఈవిఎం యంత్రాల వివి ప్యాట్ల స్లిప్పులను లెక్కింపు చేయడం జరుగుతుందని, దీని ద్వారా కౌంటింగ్ పారదర్శకత పెరుగుతుందని అన్నారు. కౌంటింగ్ నిర్వహించే సమయంలో అధికారులు, సిబ్బంది నిబంధనలను గుర్తించుకోవాలని, ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాలను పాటించాలని, కౌంటింగ్ హాల్లో అధికారులు, సిబ్బంది మౌనంగా ఉండాలని, ప్రశాంతంగా వ్యవహరించాలని, ఎటువంటి సందర్భం ఎదురైనప్పటికీ ప్రశాంతంగా లెక్కింపు ప్రక్రియ పకడ్బందీగా నమోదయ్యేలా చూసుకోవాలని, గందరగోళానికి గురి కావద్దని, కౌంటింగ్ ఏజెంట్లతో ఎటువంటి సంభాషణలు పెట్టుకోవద్దని, ప్రశాంతంగా వ్యవహరించాలని ఎట్టి పరిస్థితుల్లో ఆగ్రహానికి గురి కావద్దని అన్నారు. ఎన్నికల సాధారణ పరిశీలకులు రావీష్ గుప్తా మాట్లాడుతూ, ఎన్నికల ప్రక్రియలో కౌంటింగ్ చాలా కీలకమైందని, సిబ్బంది చాలా ఓపికతో ఉండాలని అన్నారు. కంట్రోల్ యూనిట్ ఫలితాలు నమోదు చేసే సమయంలో కౌంటింగ్ సూపర్వైజర్, మైక్రో అబ్జర్వర్లు వేర్వేరుగా నమోదు చేసి క్రాస్ చెక్ చేసుకోవాలని అన్నారు. సాధారణ పరిశీలకులకు కేటాయించిన ఇద్దరు మైక్రో అబ్జర్వర్లు కౌంటింగ్ హాల్ లను తనిఖీ చేస్తూ ప్రతి రౌండ్ లో 2 కంట్రోల్ యూనిట్ ఫలితాలు క్రాస్ చెక్ చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి సహాయ రిటర్నింగ్ అధికారి బి.గంగయ్య, మంథని రిటర్నింగ్ అధికారి వి.హనుమ నాయక్, రామగిరి బోర్కర్ రామచంద్ర రావు, మంథని మీడియా నోడల్ అధికారి తూము రవీందర్, కౌంటింగ్ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లమ్మ గుడిలో చోరి

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం పోతిరెడ్డిపల్లి గ్రామంలోని తాటివనంలో గల ఎల్లమ్మ దేవాలయంలో సోమవారం ఉదయం గుర్తు తెలియని వ్యక్తులు తాళాలు వేసి ఉన్న అందులోని సుమారు రూ. 30 వేల విలువ గల వెండి ఆభరణాలను అపహరించుకోని పోయినట్లు గౌడ సంఘం పెద్దలు పంజాల సతీష్, రాపర్తి శ్రీనివాస్, రాపర్తి కొండల్, దూలం శ్రీనివాస్ లు తెలిపారు, దీనిపై పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించినట్లు తెలిపారు. కాగా ఇటీవల ఎల్లమ్మ గుడి విగ్రహ ప్రతిష్టాపన అంగరంగ వైభవంగా నిర్వహించారు. కానీ ఇంతలోనే ఈ అపహరణ జరగడం దారుణమని గ్రామ ప్రజలు చర్చించుకుంటున్నారు.



## కరాటే లో బ్లాక్ బెల్ట్స్ సాధించిన కోరుట్ల ఒకినావా స్కూల్ కరాటే విద్యార్థులు

**సూర్య కోరుట్ల అర్బన్**



కరీంనగర్‌లో జరిగిన బ్లాక్ బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ లో, ఒకి నావా స్కూల్ ఆఫ్ కరాటే స్పోర్ట్స్ అసోసియే షన్ విద్యార్థులు అత్యధిక ప్రతిభ చూపి బ్లాక్ బెల్ట్ గ్రేడ్ ని సాధించారని కోచ్ అల్లె రమేష్ తెలిపారు. ఈ బ్లాక్ బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ లో కటాస్ కుమ్మితే బుంకాయి వివిధ అంశాలపై ట్రైనింగ్ పొంది అందులో పాల్గొన్న విద్యార్థులు మర్రిపల్లి బాని, బోడనందిని, కటకం హేమంత్,అంకం సంతోష్, అంబేరి రణధీర్,ఆది ప్రభాస్ లకు తెలంగాణ చీఫ్ కే వసంత్ కుమార్ చే గ్రేడింగ్ టెస్ట్ లో పాల్గొని బ్లాక్ బెల్ట్స్, సర్టిఫికెట్లు వసంత్ కుమార్ చేతుల మీదుగా విద్యార్థులు అందుకున్నారు. ఈ గ్రేడింగ్ టెస్టులో భాగంగా సీనియర్ బ్లాక్ బెల్టర్స్ కిషోర్, రాహుల్, జయదేవ్, హేమంత్, మహేష్ గార్లు పాల్గొన్నారు. విద్యార్థులను బ్లాక్ బెల్ట్ దిశగా ట్రైనింగ్ ఇచ్చి తయారు చేసినందుకు గాను కోచ్ ఆల్లె రమేష్ ప్రత్యేకంగా అభినందించారు.

## ఘనంగా ప్రెస్ క్లబ్ సెక్రటరీ జన్మదిన వేడుకలు

**సూర్య మెట్‌పల్లి:-**



టీయూడబ్ల్యూజే (ఐ జె యు) మెట్‌పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా జనరల్ సెక్రటరీ, బూరం సంజీవ్ జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. పలువురు రాజకీయ నాయకులు మీడియా సభ్యులు బూరం సంజీవ్ తో కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే ఐజేయు మెట్‌పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా ఉపాధ్యక్షుడు మహమ్మద్ అజీమ్, మాక్సుద్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బర్ల సాయన్న, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మమ్మద్ షాకిర్ సిద్ధికి హుస్సేని, బర్ల ప్రదీప్, బర్ల దిలీప్ పానుగంటి మహేందర్, బర్ల వినోద్, బర్ల ప్రదీప్, మున్సిపల్ లైసెన్స్ సర్వేయర్ మసూద్ అలీ, గోరుమంతుల రఘు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకునీ జన్మదిన వేడుకలు

**సూర్య ఎండపల్లి**



ఎండపల్లి మండల కేంద్రంలో రాష్ట్ర నాయకులు స్థానిక ఎంపిటి సి సభ్యులు మహ్మద్ బషీర్ 54 వసంతాలు పూర్తి చేసుకొని 55 వసంతంలోకి అడుగు పెడుత న్న సందర్భంగా అభిమానులు మధ్య ఘనంగా జన్మదిన వేడుకలు ఘనంగా అట్ట హాసంగా ప్రారంభమై అభిమానులు ,ప్రజలు కుటుంబ సభ్యుల మధ్య జరిగిన జన్మదిన వేడుకలు టపాకాయల మోతలతో అంబరాన్ని తాకాయి, అలాగే పుట్టిన రోజు వేడుకలకు అశేష జనం తరలి వచ్చి రాష్ట్ర నాయకులు స్థానిక ఎంపిటిసి సభ్యులు మహ్మద్ బషీర్ ను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు కేకు కట్ చేసి పంపిణీ చేశారు,స్నేహానికి వయసు తో పని లేదు అంతస్తు తో అంతస్తు తో అవసరం లేదు అని అందరినీ ప్రేమగా పలకరించే హృదయ నేతకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపడానికి పెద్ద సంఖ్యలో తరలి రావడం చూస్తే అభిమానుల హృదయాల్లో నిలిచిన నేతగా నిలిచి పోతున్నారు ఈ కార్యక్రమంలో అభిమానులు యువకులు మహిళలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే జయంతి వేడుకలు

**సూర్య మెట్‌పల్లి**

మాజీ ఎమ్మెల్యే దివంగత కోమిరెడ్డి రాములు 75వ జయంతి వేడుకలను టీపీసీసీ డెలిగేట్ మెంబర్ కల్వకుంట్ల సుజిత్ రావు. ఆదేశాల మేరకు కాంగ్రెస్ నాయకులు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కొమిరెడ్డి రాములు నివాసంలో ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి అనంతరం కేక్ కట్ చేసి జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి పట్టణ మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఖుతుబోద్దీన్ పాషా, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు అందే మారుతీ, ఎన్ ఎస్ యు ఐ కోరుట్ల అసెంబ్లీ వర్కింగ్ ప్రెసిడెంట్ గద్దల భరత్ రాజ్,ముద్దం ప్రశాంత్,యండి మాజీద్,సమీర్ సర్కార్, శ్రీకాంత్, అరుణ్, చిరంజీవి,తేజ,మను, ఈశ్వర్,సల్మాన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## పాలిసెట్‌లో సిరిసిల్లకు రాష్ట్రస్థాయి ర్యాంకులు

**సూర్య సిరిసిల్ల టౌన్**

పద్మశాలి అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ రాజన్న సిరిసిల్ల జిల్లా ఆధ్వర్యంలో 45 రోజుల పాటు నిర్వహించిన పాలిటెక్నిక్ ఎంట్రన్స్ ఉచిత శిక్షణలో 60 మంది విద్యార్థులు పాల్గొని అత్యున్నత రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించినట్లు పోపా ప్రధాన కార్యదర్శి కనుకుంట్ల పున్నంచందర్ తెలిపారు. సిరిసిల్ల ప్రగతి నగర్ కు చెందిన మార్గం భవాని రాష్ట్ర స్థాయిలో 373 ర్యాంక్ సాధించిందని అన్నారు. అదేవిధంగా 5000 వేల లోపు ర్యాంకులను 26 మంది విద్యార్థులు,10 వేల లోపు ర్యాంకులను 41 మంది విద్యార్థులు సాధించినట్లు తెలిపారు. మార్గం భవాని 373, గాలి భానుశ్రీ 1395, మామిడాల నందిని 1960, గుండ్లపెల్లి వర్ధన్ 2616, చేర్యాల చక్రధర్ 2963, ఒగ్గు సుశాంత్ 3309, బొద్దుల అద్వైత,గుండెల్లి సిరి,గడ్డం శివ క్రిష్ణ, ఇప్పనపెల్లి హర్షిత్,మిట్టపల్లి తరంగిణి,ఆమిదాల అనుషలు అత్యుత్తమ ర్యాంకులు సాధించినట్లు పున్నంచందర్ తెలిపారు. పోపా ద్వారా ఉచిత పాలి సెట్ శిక్షణ పొందిన వారిలో 95 శాతం మంది విద్యార్థులకు ప్రభుత్వ పాలి టెక్నిక్ కళాశాలలో సీటు వస్తుందని అన్నారు. ఈ సందర్భంగా పాలి సెట్ లో ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను,ఉచితంగా శిక్షణ అందించిన ఉపాధ్యాయులను పాలి సెట్ కోర్స్ డైరెక్టర్స్ మండల విద్యాధికారి దూస రఘుపతి,గాజుల ప్రతాప్,మచ్చ ఆనందం, కనుకుంట్ల పున్నం ఛందర్,మామిడాల భూపతి, వాసాల హరిప్రసాద్,అడేపు వేణు,భైరి రవీందర్, కనుకుంట్ల తిరుమల,ఆంకారపు జ్యనోభ,గెంట్యాల భూమేష్ తదితరులు అభినందించారు.

# తెలంగాణ గీతాలాపనలో 'మనోడు'

**- కాల్వ శ్రీరాంపూర్ వాసికి అరుదైన ఛాన్స్ - కోరస్ సింగర్ గా రాణిస్తున్న హైమత్**
**- వెల్లువెత్తుతున్న అభినందనలు**

**సూర్య, కాల్వ శ్రీరాంపూర్**

తెలంగాణ రాష్ట్ర అధికారిక గీతాలాపనలో మారుమూల గ్రామ వాసి భాగమై అరుదైన ఘనతను దక్కించుకున్నాడు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి దశాబ్ది కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా తెలంగాణ ఆవిర్భావ సంబరాల్లో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర నూతన "జయ జయహే తెలంగాణ" గీతాలాపన సభ్యుల్లో కాల్వ శ్రీరాంపూర్ వాసి అవకాశం పొందాడు. తెలంగాణ గేయానికి అందెశ్రీ పాట రాయగా, ఆస్కార్ అవార్డు గ్రహీత, ఫేమస్ మ్యూజిక్ డైరెక్టర్ అయిన కీరవాణి ఆధ్వర్యంలో స్వరకల్పన చేశారు. దీంతో మండల ప్రజల నుంచి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.

**- ఉన్నత చదువుల కోసం వెళ్లి.. కోరస్ సింగర్ గా రాణిస్తూ..**

కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రానికి చెందిన మొహమ్మద్ రజాక్- సఫియా దంపతుల కుమారుడైన మొహమ్మద్ హైమత్ గత 24 సంవత్సరాల క్రితం 2010 లో ఎంబీఏ కోర్సు చదవడానికి హైదరాబాదుకు వెళ్ళాడు. ఆయనకు పార్థసారథి అనే సింగర్ తో పరిచయం ఏర్పడి కీర్తన స్టూడియోలో సంగీతం నేర్చుకున్నాడు. ఒకపక్క ఎంబీఏ పూర్తి చేస్తూ మరోపక్క స్టూడియో కు వచ్చిన సాహిత్య కళాకారులతో పరిచయం ఏర్పడి వారికి తాను పాటలు పాడి తన గొంతుకకు పదును పెంచుతూ.. శభాష్ అనిపించుకున్నారు. అదే కాకుండా యూట్యూబ్ ఫేమస్ చరణ్ అర్జున్ మ్యూజిక్ డైరెక్టర్ వద్ద కోరస్, ట్రాక్ సింగర్ గా మంచి పేరు తెచ్చుకున్నారు. దాంతో అనేకమంది సాహిత్య కళాకారుల వద్ద కోరస్, ట్రాక్ సింగర్ గా సినిమా ఇండస్ట్రీలో పరిచయం ఏర్పడి సుమారు 400 పాటలకు కోరస్, ట్రాక్ సింగర్ గా రాణిస్తూ.. సినిమా ఇండస్ట్రీలో మంచి పేరు సాధించాడు.

**- కీరవాణి టీమ్ లో కీలక సింగర్గా..**

హీరో నాగార్జున సినిమా రాజన్న చిత్రం, సవ్యసాచి సినిమాల ద్వారా సంగీత దర్శకులు కీరవాణికి, దగ్గరయ్యారు. దీంతో సంగీత దర్శకులు కీరవాణికి అనుచరుడుగా పలు సినిమా పాటలకు కోరస్ ట్రాక్ సింగర్ గా కొనసాగుతున్నారు.

**- టర్నింగ్ పాయింట్ గా "కాలం నీతో నడవదు"**

హైమత్ కు తెలంగాణ రాష్ట్ర గీతాలాపనలో గ్రూప్ సాంగ్ లో మెయిన్ సింగర్ గా అవకాశం దక్కింది. అలాగే తెలంగాణలో కాలం నీతో నడవదు.. పాట పాడి కెరీర్ కు టర్నింగ్ పాయింట్ గా మారింది. స్వతహాగా సుమారు 10 పాటలకు కంపోజ్ చేశారు. తెలుగు, తమిళ, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో సైతం పాటలు పాడారు. అదే కాకుండా ఈ భాషల్లో డబ్బింగ్ సినిమాలకు ఎన్నో పాటలు పాడారు. చాలామంది సంగీత మ్యూజిక్ డైరెక్టర్లతో పనిచేసి మంచి పేరు సంపాదించుకున్నారు.

**- బాహుబలిలో భాగమైన హైమత్..**

భారతీయ చలనచిత్ర పరిశ్రమలో చారిత్రాత్మకంగా నిలిచిపోయిన బాహుబలి సినిమాలోనూ భాగమయ్యారు. బాహుబలి సినిమా మొదటి, రెండవ పార్ట్





లలో కోరస్ సింగర్ గా, బ్యాక్ గ్రౌండ్ సింగర్ గా మంచి పేరు సంపాదించుకున్నారు. అదే కాకుండా 400 సినిమాలే కాకుండా సీరియల్స్ లో, ప్రైవేట్ సాంగ్స్ అనేకం పాడారు.

**- అవకాశాలు.. అందిపుచ్చుకొని..**

2012లో లవ్ సైకిల్ సినిమా లో ఫస్ట్ సాంగ్ అగస్త్య మ్యూజిక్ డైరెక్టర్ ఆధ్వర్యంలో అవకాశం వరించింది. సంగీత దర్శకులు కీరవాణికి కీబోర్డు ప్లేయర్ గా పని చేస్తున్న జీవన్ బాబు పరిచయంతో కీరవాణితో పరిచయం ఏర్పడి అవకాశాలను అందిపుచ్చుకున్నట్లు పేర్కొన్నారు.తెలంగాణలో ఫేమస్ పాటైన కాలం నీతో నడవదు, నందమూరి కళ్యాణ్ రామ్ బింబిసారా సినిమా లో పోతేనే పలుకుల అమ్మాయి, త్రిబుల్ (ఆర్ఆర్ఆర్) ఆర్ సినిమా లో ఎత్తర జెండా, సవ్యసాచి సినిమాలో టిక్కు టిక్కు పాట, కొత్తజంట సినిమాలో అరెరే పిలుపు పాట, లవర్స్ సినిమాలో ఎంతో తెలియని దూరం పాట, తదితర సినిమాలతో పాటు అనేక సినిమాల్లోపాటలుపాడితన నైపుణ్యాన్ని చాటుకున్నారు.

**- పోలీస్ గీతాల్లోనూ ప్రతిభ..**

మొహమ్మద్ హైమత్ పోలీసుల గీతాలు పాడి ఔరా.. అనిపించి అధికారులను మెప్పించి హైదరాబాద్ కమిషనర్ తో సన్మానించబడ్డారు. అదే కాకుండా ఎంతోమంది సంగీత డైరెక్టర్లతో, కళాకారులతో, హీరోలతో అనేకసార్లు అభినందించబడి సత్కారాలు పొందారు. ఇటీవల తెలంగాణ రాష్ట్ర గీతాలాపనలో గ్రూప్ సాంగ్ లో మెయిన్ సింగర్ గా పాట పాడిన హైమత్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు అభినందించారు.

**- సీఎం అభినందించడం మర్చిపోలేను.. మొహమ్మద్ హైమత్ సింగర్**

తెలంగాణ రాష్ట్ర గీతాలాపనలో అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నా. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించడాన్ని జీవితంలో మరిచిపోలేను. మంచి సింగర్ గా పేరు తెచ్చుకోవాలని ఉంది. మంచి సింగర్ గా పేరు తెచ్చుకొని తల్లిదండ్రులకు, గురువులకు, గ్రామానికి పేరు తీసుకొస్తా.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## సాదాసీదాగా సర్వసభ్య సమావేశం

**సూర్య,రాయికల్1**

సీజనల్ వ్యాధుల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలని రాయికల్ మండల పరిషత్ అధ్యక్షురాలు లావుడియా సంధ్యారాణి సురేందర్ నాయక్ అన్నారు.స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ సంధ్యారాణి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది.ఇట్టి సర్వసభ్య సమావేశానికి కేవలం ఐదుగురు ఎంపీటీసీ సభ్యులు వైస్ ఎంపీపీ మహేశ్వర రావు, మైతాపూర్ ఎంపీటీసీ రాజనాల మధుకర్, కుమ్మరిపల్లి ఎంపీటీసీ నాగరాజు,బోర్నపల్లి ఎంపీటీసీ కవిత మాత్రమే హాజరయ్యారు.ఈ సందర్భంగా విద్య,వైద్యం,వ్యవసాయం అంశాలపై చర్చ నిర్వహించారు.ఈ సందర్భంగా రైతులకు సకాలంలో విత్తనాలు అందేలా అధికారులు చర్యలు చేపట్టాలని సభ్యులు కోరారు. పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పథకం ద్వారా మండలంలో పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయడం జరిగిందని,పనులు ప్రారంభ దశలో ఉన్నాయని మండల విద్యాధికారి గంగాధర్ తెలిపారు.మండల



పరిధిలో కుటుంబ నియంత్రణ ఆపరేషన్ల పట్ల ప్రజాప్రతినిధులు,గ్రామాల్లో అవగాహన కల్పించాలని ప్రజాప్రతినిధులను మండల వైద్యాధికారులు కోరారు.అనంతరం మండల పరిషత్ అధ్యక్షురాలు సంధ్యారాణి మాట్లాడుతూ అధికారులు,ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి రానున్న వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆమె సూచించారు.విద్య, వైద్యం పట్ల వ్యవసాయం పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండి ప్రజలకు అవసరమైన సదుపాయాలను కల్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు.గత ఐదు సంవత్సరాలుగా అధికారుల అండతో స్థానిక ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ సహకారంతో మండల పరిషత్ ఎంపీటీసీ,సర్పంచుల సహకారంతో మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించడం జరిగిందని, దీనికి సహకరించిన ప్రతి ఒక్కరికి ఆమె ధన్యవాదాలు తెలిపారు.ఈ సమావేశంలో ఎంపిఓ సుష్మ, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# రాజన్న సేవలో రాజన్న ఆలయ ఈఓ దంపతులు

**సూర్య, వేములవాడ**

రాజన్న సిరిసిల్ల జిల్లా, దక్షిణ కాశీగా పేరుగాంచిన, ప్రసిద్ధ శైవ క్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని సోమవారం రాజన్న ఆలయ కార్యనిర్వహణ అధికారి రామకృష్ణ దంపతులు దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా స్వామివారికి అత్యంత ప్రీతిపాత్రమైన కోడెమొక్కులు చెల్లించుకున్నారు.దర్శనం అనంతరం నాగిరెడ్డి మండపంలో ఆలయ స్థానాచార్యులు అప్పాల భీమా శంకర శర్మ వేదోక్త ఆశీర్వచనం చేసి,ఈఓ దంపతులను సత్కరించి,స్వామివారి లడ్డూ ప్రసాదాలను అందజేశారు.



# గౌతమ్ ఉన్నత పాఠశాల యన్.సి.సి విద్యార్థుల సి.ఎ.టి.సి క్యాంపు ట్రేనింగ్

**సూర్య కోరుట్ల అర్బన్**



స్థానిక కోరుట్ల పట్టణంలోని గౌతమ్ ఉన్నత పాఠశాలలో జాతీయ క్యాడెట్ కార్ప్స్ (యన్.సి.సి )9వ బెటాలియన్ విద్యార్థులు కరీంనగర్ పారమిత హెరిటేజ్ హై స్కూల్ లో నిర్వహించిన కంబైడ్ అనువల్ ట్రేనింగ్ క్యాంపును -1 పూర్తి చేసుకున్నారు. ఈ సందర్భంగా కల్నల్ డెనియల్ మాట్లాడుతూ యువతలో క్రమశిక్షణ, ఫిట్నెస్ ను పెంపొందించేందుకే ఎన్.సి.సి ఉద్దేశించింది అని అదేవిధంగా క్యాడెట్లు అన్నిరంగాల్లో రాణించాలనీ, శిక్షణ కార్యక్రమాలను ఆస్వాదించాలని వారిలో స్నేహ స్ఫూర్తిని పెంపోందించుకోవాలని ఆయన సూచించారు. శిబిరంలో క్యాడెట్లు శారీరక శిక్షణ, యోగా, డ్రిల్, ఫైరింగ్, మ్యాప్ రీడింగ్,ఫీల్డ్ క్రాఫ్ట్, యుద్ధ క్రాఫ్ట్, ఆరోగ్యం, పరిశుభ్రతలో పాల్గొంటారు. ఈ సందర్భంగా పాఠశాలవ్యవస్థాపకులు యం.ఎ గఫార్ విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రెసిడెంట్ యం.ఎ కిజర్, కరస్పాండెంట్ యం.ఎ గఫార్, జాయింట్ సెక్రటరి యం.ఎ అఫ్రోజ్, యన్.సి.సి అడ్మిన్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కల్నల్ రాకేశ్వర్ జస్వాల్, సబ్ మేజ్ సాగర్ సింగ్, అసోసియేటెడ్ యస్.సి.సి అధికారులు, పాఠశాల ప్రిన్సిపాల్స్ గోపి మారాసి, క్రిస్టినా,ఎ.యన్.ఒ విజయ్నాయక్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# కౌంటింగ్ సిబ్బంది కేటాయింపు

**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆధ్వర్యంలో ప్రక్రియ**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ఓట్ల లెక్కింపు కోసం పార్లమెంట్ పరిధిలోని నియోజకవర్గాల వారీగా కౌంటింగ్ సిబ్బందిని కేటాయించా రు. సెకండ్ రాండమైజేషన్ ప్రక్రియ కరీంనగర్ కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో సోమవారం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఎన్నికల సాధారణ పరిశీలకులు ఐఏఎస్ అధికారి అమిత్ కటారియా, కౌంటింగ్ పరిశీలకురాలు జీ నజ్మా పర్యవేక్షించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటికే కౌంటింగ్ సూపర్వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్లు, మైక్రో అబ్జర్వర్లకు ఓట్ల లెక్కింపుపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించామని పేర్కొన్నారు.